RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 27 సెప్టెంబర్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:100

## రూ.7,500 కోట్లతో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ప్రారంభించిన: ప్రధాని మోదీ

### - ఒక్కో మహిళ అకౌంట్‌లో రూ.10వేలు జమ!





పాట్నా, సెప్టెంబర్ 26బిహార్‌లో మహిళా సాధికారిత కోసం జేడీయూ, ఎన్?డీఏ డంబుల్ ఇంజిన్ సర్కార్ కృషి చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నితీశ్ కుమార్ ప్రభుత్వంలో మహిళలు సురక్షితంగా ఉన్నారని చెప్పారు. త్వరలోనే బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఆ రాష్ట్రంలో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.

మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.7,500 కోట్లతో రూపొందించిన ఈ పథకాన్ని ప్రధాని దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ కానుంది. అనంతరం మాట్లాడిన మోదీ గతంలో ఆర్?జేడీ పాలనలో మహిళలు చాలా బాధలు పడ్డారని, వారికి రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. వారి పాలనలో శాంతిభద్రతలు దయనీయంగా ఉండేవని డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చాక పరిస్థితులు మెరుగుపడ్డాయని అన్నారు. బిహార్‌లో మరోసారి ఆర్?జేడీ అధికారంలోకి రాకుండా చూసుకోవాలని మహిళలకు ప్రధాని కోరారు.ఏ సోదరుడైనా తన సోదరి ఆరోగ్యంగా, సంతోషంగా ఉన్నప్పుడు, ఆమె కుటుంబం ఆర్థికంగా బలంగా ఉన్నప్పుడే సంతోషంగా ఉంటాడు. అందుకోసం ఏది అవసరమో అది ఆ సోదరుడు చేస్తాడు. ఇవాళ మీ సోదరులమైన నేను (నరేంద్ర మోదీ), నితీశ్ కుమార్?లు కలిసి మీ సేవ, శ్రేయస్సు, ఆత్మగౌరవం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నాం. నేటి కార్యక్రమమే దీనికి ఉదహరణ. ఈ పథకం గురించిన నాకు చెప్పినప్పుడు దాని విజన్‌ను చూసి నేను చాలా సంతోషించాను. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ కచ్చితంగా ఈ పథకం వల్ల ప్రయోజనాన్ని పొందుతుంది. ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకం, కేంద్ర లఖ్‌పతి దీదీ అభియాన్‌కు కొత్త బలాన్ని ఇస్తుంది."మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం

"ఈ పథకం కింద ప్రతి కుటుంబంలోని ఒక మహిళకు, ఆమెకు నచ్చిన జీవనోపాధి కార్యకలాపాల కోసం ఆర్థిక సాయం అందిస్తారు. దీని వల్ల ఆమెకు సామాజిక సాధికారత, ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తాయి. ఈ స్కీమ్?లో మొదటగా ప్రతి లబ్ధిదారుకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ కింద రూ.10వేలు అందిస్తారు. తదుపరి దశల్లో వారు రూ.2 లక్షల వరకు ఆర్థిక సాయం పొందే అవకాశం ఉంటుంది.

వ్యవసాయం, పశుపోషణ, హస్తకళలు, టైలరింగ్, నేత, చిన్న తరహా సంస్థలు వంటి ఎంపిక చేసిన రంగాల్లో, మహిళలకు ఆర్థిక సాయం అందిస్తారు. అంతేకాదు స్వయం సహాయక బృందాలకు అనుసంధానంగా పనిచేసే కమ్యూనిటీ రిసోర్స్? పర్సన్ల ద్వారా మహిళల ఆర్థిక కార్యకలాపాలకు సహాయ, సహకారాలు అందిస్తారు. అవసరమైన శిక్షణ కూడా కల్పిస్తారు. మరీ ముఖ్యంగా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెట్లో అమ్మడానికి, రాష్ట్రంలోని గ్రామీణ హాట్ బజార్లను మరింతగా అభివృద్ధి చేస్తారు." అని ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది.బీహార్?లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష పార్టీలు బిహార్?లో ఓటు చోరీ యాత్రలు, ఓటర్ అధికార్? యాత్రలు లాంటివి చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. దీనితో ఓటర్లను ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు ఎన్?డీఏ కూటమి ప్రభుత్వం తాజా పథకాన్ని ప్రారంభించడం గమనార్హం.

## తెలంగాణ డిజిపిగా శివధర్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 26 తెలంగాణ డిజిపి గా శివధర్ రెడ్డి నియమకమయ్యారు ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు దారి చేసింది 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్న ప్రస్తుతం తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ గా పనిచేస్తున్నారు అక్టోబర్ 1న తెలంగాణ డిజిపిగా బాధ్యతలు చేపట్టనున్నారు బత్తుల శివధర్ రెడ్డి.

జన్మస్థలం స్థానిక స్థలం: టూల్-ఎ-కలాన్ (పెద్దతుండ్ల) గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా.విద్య: హైదరాబాద్‌లో ప్రాథమిక పాఠశాల నుండి ఎల్.ఎల్.బి (ఉస్మానియా విశ్వవిద్యాలయం) వరకులి

1994 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలంలోని టూల్-ఎ-కలాన్ (పెద్దతుండ్ల) గ్రామానికి చెందినవారు. హైదరాబాద్‌లో జన్మించిన ఆయన నగరంలో పాఠశాల విద్య మరియు ఉన్నత విద్యను పూర్తి చేశారు, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎల్.ఎల్.బి పట్టభద్రులయ్యారు. న్యాయవాదిగా కొంతకాలం ప్రాక్టీస్ చేసిన తర్వాత, 1994లో సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులై ఐపీఎస్ లో చేరారు మరియు ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయించబడ్డారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత, ఆయన కేడర్‌ను తెలంగాణకు తిరిగి కేటాయించారు.ప్రస్తుతం ఆయన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హోదాలో ఉన్నారు మరియు తెలంగాణ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ చీఫ్‌గా పనిచేస్తున్నారు. మూడు దశాబ్దాలకు పైగా సేవలో ఉన్న, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో అనేక కీలక పదవులను నిర్వహించారు. ఆయన కెరీర్

ప్రారంభ సేవ (1996%-%1998): విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం మరియు చింతపల్లి సబ్-డివిజన్‌లలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏ ఎస్ పి )గా పనిచేశారు. తరువాత, 1998 నుండి 2000 వరకు అదనపు ఎస్పీగా, ఆయన ఎలైట్ గ్రేహౌండ్స్‌తో మరియు తరువాత ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లిలో పనిచేశారు.పోలీస్ సూపరింటెండెంట్ (2000%-%2007): నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు మరియు గుంటూరు జిల్లాలకు ఎస్పీగా పనిచేశారు.

2004లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్)గా మరియు హైదరాబాద్‌లోని సౌత్ జోన్ డిసిపి గా (2007%-%08) కూడా పనిచేశారు. అదనంగా, ఆయన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ కి ఎస్పీగా పనిచేశారు. ఆయన శాంతి పరిరక్షక మిషన్‌లో భాగంగా కొసావోలోని ఐక్యరాజ్యసమితి మిషన్ (%ఖవీవీ×ఖ%)కి నియమించబడ్డారు.

సీనియర్ నియామకాలు:

డి ఐ జి, ఎస్పిఐబీఫ్ (2008%-%2012)అదనపు డైరెక్టర్, అవినీతి నిరోధక బ్యూరో

డైరెక్టర్, ఏసీబీ ఐజి గా పదోన్నతి పొందిన తర్వాతపోలీస్ కమిషనర్, విశాఖపట్నం నగరం (2012%-%2014)తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు (2014): తెలంగాణలో ఇంటెలిజెన్స్ విభాగానికి ఇన్స్పెక్టర్ జనరల్ హోదాలో మొదటి చీఫ్ అయ్యారు.

తరువాత అదనపు డిజిపి హోదాకు పదోన్నతి పొందిన తర్వాత పర్సనల్ వింగ్, రైల్వేస్ %ఁ% రోడ్ సేఫ్టీలో పనిచేశారు.ఇటీవలి పాత్రలు: డిసెంబర్ 2023లో, కాంగ్రెస్ ప్రభుత్వం అదనపు డిజిపి హోదాలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా తిరిగి నియమించింది. ఆగస్టు 2024లో పదోన్నతి పొందిన తర్వాత, ఆయన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హోదాతో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా కొనసాగుతున్నారు.

ముఖ్యమైన విజయాలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆయన మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా (2014) నియమితులయ్యారు మరియు 2023 సంవత్సరంలో ఇంటెలిజెన్స్ ఇన్‌ఛార్జ్‌గా కూడా నియమితులయ్యారు.లా %ఁ% ఆర్డర్ %ఁ% యాంటీ-ఎల్‌డబ్ల్యుఇ ఆపరేషన్స్:

నల్గొండ ఎస్పీగా (2000%-%2002), నిషేధిత సిపిఐ (ఎంఎల్) (పీడబ్ల్యు), తరువాత సిపిఐ (మావోయిస్ట్) హింసాత్మక కార్యకలాపాలను విజయవంతంగా తటస్థీకరించారు.అనేక హై-ప్రొఫైల్ కేసులను దర్యాప్తు చేసి ప్రభావవంతమైన నివారణ పోలీసింగ్ చర్యలను అనుసరించారు.ఫ్యాక్షన్ %ఁ% సామాజిక హింసను అరికట్టడం:

నెల్లూరు (మత్స్యకారుల సంఘర్షణలు) మరియు పల్నాడు, గుంటూరు (రాజకీయ గ్రూపులు)లో 2004%-%2007 మధ్య వర్గ హింసను నియంత్రించారు.శాంతిని పునరుద్ధరించడానికి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని అమలు చేశారు మరియు లైంగిక అక్రమ రవాణా మరియు లాడ్జీలను మూసివేయడాన్ని అరికట్టడానికి అనైతిక ట్రాఫిక్ నిరోధక చట్టం (పిటా)ను ఉపయోగించారు.

సంక్షోభ నాయకత్వం:

2007లో, మక్కా మసీదు బాంబు పేలుళ్ల మరియు ఆ తరువాత జరిగిన పోలీసు కాల్పుల్లో 14 మంది మరణించిన తరువాత, ప్రభుత్వం అతన్ని హైదరాబాద్ సౌత్ జోన్ డి సి పిగా నియమించింది.ఆ అత్యంత సున్నితమైన మరియు సవాలుతో కూడిన కాలంలో, అతను పగలు మరియు రాత్రి అవిశ్రాంతంగా పనిచేశాడు, అన్ని వర్గాల ప్రజలలో విశ్వాసాన్ని కలిగించాడు మరియు శాంతి మరియు క్రమశిక్షణను సమర్థవంతంగా పునరుద్ధరించాడు.

ట్రాఫిక్ %ఁ% రోడ్డు భద్రత:

విశాఖపట్నం సిపి గా ,,అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా ప్రచారాన్ని ప్రారంభించారు, ఇది ప్రమాదాలను తగ్గించింది మరియు ప్రజల అవగాహనను మెరుగుపరిచింది.

నేరాలను తగ్గించడానికి 2013లో సీసీటీవీ ఆధారిత హోటల్ భద్రతను అమలు చేశారు.

ప్రధాన కార్యకలాపాలు:

2016లో పేరుమోసిన గ్యాంగ్‌స్టర్ నయీమ్‌ను తటస్థీకరించిన ఆపరేషన్‌ను ప్లాన్ చేసినందుకు ఘనత. యుఎన్ఓ యొక్క శాంతి పరిరక్షణ మిషన్‌లో భాగంగా కొసావో (%ఖవీవీ×ఖ%)లోని ఐక్యరాజ్యసమితి మిషన్‌కు ఆయనను నియమించారు.

పతకాలు %ఁ% గుర్తింపునిష్కళంకత మరియు నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన, నిష్పక్షికమైన, మరియు ప్రొఫెషనల్ అధికారిగా విస్తృతంగా పరిగణించబడుతున్నారు. వామపక్ష తీవ్రవాదం (%ూఔజు%) ను అరికట్టడంలో మరియు రాష్ట్రాలలో ఉగ్రవాద మాడ్యూళ్లను నిర్మూలించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

గౌరవాలలో ఇవి ఉన్నాయి:

పోలీస్ శౌర్య పతకం (2002)

అంత్రిక్ సురక్ష సేవా పతకం (2003)ఐక్యరాజ్యసమితి శాంతి పతకం (2003)

భారత పోలీసు ప్రతిభ పతకం (2011)

విశిష్ట సేవ కోసం రాష్ట్రపతి పోలీసు పతకం (2020)అతి ఉత్కృష్ట సేవా పదక్ (2023)ప్రశంస లేఖ, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ (2015)అసాధారణ నిఘా కార్యకలాపాల కోసం "అసధరన్ ఆసుచన కుశల్ పదక్" (2018)

తెలంగాణ పోలీసుల "వెరిఫాస్ట్" పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ దరఖాస్తుకు విదేశాంగ మంత్రి (2015 %ఁ% 2025) నుండి ఎక్సలెన్స్ సర్టిఫికెట్లు పొందారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బిఆర్ఎస్ అభ్యర్థి గా మాగంటి సునీత



జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 26జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ పేరును ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉపఎన్నికకు పార్టీ అభ్యర్థిగా ఆయన సతీమణి సునీత పేరును బీఆర్?ఎస్? అధినేత, మాజీ సీఎం కేసీఆర్? ప్రకటించారు. పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీహిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతకే ప్రాధాన్యత ఇస్తూ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు బీఆర్ఎస్? తెలిపింది. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గౌరవిస్తూ, జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్? నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా హైదరాబాద్? నగర రాజకీయాల్లో ఈ స్థానం కీలకంగా ఉండటంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్?ఎస్ పార్టీలు తమ శక్తిసామర్థ్యాన్ని కూడగట్టుకుంటున్నాయి. ఇది కేవలం ఉపఎన్నిక మాత్రమే కాకుండా మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు ప్రతిష్ఠాత్మక పోరాటంగా భావిస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూన్? నెలలో మరణించిన విషయం తెలిసిందే. దీంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అవసరం ఏర్పడింది.

గోపీనాథ్?పై నమ్మకంతో : తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై మాగంటి సునీత ఆనందం వ్యక్తం చేశారు. గోపీనాథ్?పై నమ్మకంతో, తనపై విశ్వాసంతో ఈ ఉపఎన్నికకు అభ్యర్థిగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఈ అవకాశం ఇచ్చిన కేసీఆర్?, కేటీఆర్?కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానన్నారు.సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు : జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికలో గెలుపొందేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్?ఎస్?లు శక్తియుక్తులన్నీ కూడగట్టుకుంటున్నాయి. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు బీఆర్?ఎస్? గట్టిగా ప్రయత్నిస్తుంది. హైదరాబాద్? అన్ని నియోజకవర్గాల్లో విజయ కేతనం ఎగురవేసిన గులాబీ పార్టీ, ఫిరాయింపులు, కంటోన్మెంట్? ఉపఎన్నికలో స్థానాలను కోల్పోయింది. కానీ ఈసారి మాత్రం ప్రభుత్వ వైఫల్యాలను ఆసరాగా చేసుకుని ఎన్నికల్లో దూసుకెళ్లాలని ప్రయత్నిస్తుంది. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, ఫించను, మహిళలకు రూ.2,500 వీటన్నింటినీ ఎన్నికల్లో ప్రజలకు తెలియజేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తుంది.

గెలిస్తే వారికి మంత్రి పదవి? : కాంగ్రెస్ నేతలు జూబ్లీహిల్స్?లో గెలిస్తే మంత్రివర్గంలో స్థానం ఖాయమంటూ ప్రచారం చేస్తున్నారు. దీంతో సీనియర్ నేతలు, ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫహీం ఖురేషీ, నవీన్‌కుమార్ యాదవ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌లు ఆసక్తి ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. తాను కూడా పోటీ చేస్తానంటూ దానం నాగేందర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం పార్టీ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, జి.వివేక్‌కు సమాచారం ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సమాచారాన్ని వారు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సుముఖత వ్యక్తం చేయలేదని సమాచారం.



టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారిని కలుసుకుని, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ప్రజాహిత నిర్ణయాలను వివరించారు.

అక్టోబర్ నెలాఖరు లోపు డిసిసి అధ్యక్షుల నియామకాలు పూర్తవుతాయని ప్రకటించారు.

జిల్లాల్లో సమర్ధవంతమైన నాయకత్వం తీసుకురావాలని, ప్రతిపక్షాలను ధైర్యంగా ఎదుర్కొనే నాయకులకే బాధ్యతలు అప్పగించాలని ఖర్గే గారు సూచించారు.

సంస్థాగత పునర్నిర్మాణం పకడ్బందీగా, ఏ గ్రూపు ఒత్తిళ్లకు లొంగకుండా జరగాలని ఆదేశించారు.

అక్టోబర్ 4 నుండి ఏఐసీసీ పరిశీలకులు జిల్లాల్లో పర్యటించి, అక్టోబర్ 15 నాటికి ప్రతి జిల్లా నుంచి ఆరుగురు పేర్లను సమర్పిస్తారు.

ప్రజాబలం

27 సెప్టెంబర్ 2025 శనివారం

# నిర్లక్ష్యపు నీడలలో శాతవాహనుల రాజధాని

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు , శాత వాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహా రాష్ట్ర లోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లా నే వారి మూల పురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ .ల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గటూర్ మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాల లోని పుట్ట కోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించ బడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను , కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎపిగ్రాఫిక్ అసిస్టెంట్ (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరి శర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో , ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడగలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన "మహా తలవర, మహా సేనాధిపతిపతిస" అను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేద్రముగా ఏలిన చివరి శుంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగోబదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వ రాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చు చున్నదని పురావస్తు శాఖ మాజీ డైరక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శా స్త్రీ సోదాహరణంగా నిరూపించారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు , ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస గతం చేశారు. వానిలో "రజో శాతవాహ , రజో సాతకంనిస" ఆని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెములను బట్టి శాతవాహన వంశ మూల పురుషుడైన శాత వాహనుడు ఆంధ్ర గోపులను , శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాతవాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో భాగమై, ఆంధ్ర భృత్యులుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకున్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణయ్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వివరించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతి లోని గోదావరి వర్ణన ఆధారంగా, లభ్యమైనట్లు శ్రీముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని స్పష్టం అవుతున్నది. కోటిలింగాల సమీపమున గల గుట్ట జైన మునులకావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. సమీపాన క్రీ.పూ.రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటపముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదావరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమ లున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటక శాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్రకు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటిలింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపు టంచున పయనిసున్నది. స్థానికుల, దాతల చేయూత, ధర్మకర్తల మండళ్ళ కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచుకుంది. పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన – నీటి మూటలు గానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు , చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్టడంపై, నిర్ణయాత్మక కార్యక్రమాలను చేపట్టడంలో ఆలసత్వాన్నే ప్రదర్శించారు. ఈ కారణంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాచీన చరిత్రకు సాక్షీ భూతంగా నిలిచిన కోటిలింగాల నేడు కాలగర్భంలో కలిసి పోయే ప్రమాదంలో ఉంది. శ్రీపాద ప్రాజెక్టు నిర్మాణ చర్యలలో భాగంగా చారిత్రక గ్రామానికి వరద ముప్పు భయభ్రాంతులకు గురి చేస్తున్నది. దీనితో ఈ గ్రామ చరిత్ర పుటల నుంచి కనుమరుగు అయ్యే ప్రమాదమూ లేకపోలేదు. ఈ విషయాన్ని ఆలస్యంగా నైనా గ్రహించిన జిల్లా మేధావి వర్గం, కోటి లింగాలను పరిరక్షించే చర్యలు గైకొనాలని గత ప్రభుత్వానికి విన్నవించింది. రాష్ట్ర రాజధాని నుండి సైతం ఈ అంశంపై అవగాహన కలిగిన దివంగత ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్ రావు, మల్లేపల్లి లక్ష్మయ్య, ఆచార్య జయధీర్ తిరుమల రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజిరెడ్డి, ఐకాస కన్వీనర్ కోదండరాం, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు కవిత, కవి గాయకులు దేశపతి శ్రీనివాస్, కుర్రా జితేంద్ర బాబు లాంటి మేధావులను రప్పించి, కోటిలింగాల పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించి, తద్వారా గత ప్రభుత్వం దృష్టి ఆకర్షించి, పరిరక్షించే ప్రయత్నం చేసింది. అపురూప నాణేలు లభ్యమైన కోటిలింగాల గ్రామం ఖాళీ అయితే, త్రవ్వకాలకు మరింత సానుకూలత ఉండగలదనే ప్రతిపాదన అందుకున్న రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ చెన్నారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి, కోర్ కమిటీ నిర్ణయాన్ని అనుసరించి తవ్వకాలు జరిపేలా కృషి సల్పగలమని ప్రకటించి నామ మాత్రపు తవ్వకాలు చేపట్టి చేతులెత్తేయడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు గురికాకుండా ఆలంపూర్ లో నిర్మించినట్లు, కోటిలింగాల పరిరక్షణ గోడలు నిర్మించాలనే ప్రతిపాదన చాలా కాలంగా కాగితాలకే పరిమిత మైంది. గతంలో నాటి సంబంధిత మంత్రి పొన్నాల లక్ష్మయ్య వద్ద ప్రతిపాదనలు ఉన్నా, పట్టించు కోలేదు. తెరాస ప్రభుత్వ సంబంధిత గత కార్యదర్శి వెంకటేశం దర్శించి, తగు చర్యలు తీసుకునేందుకు సానుకూలత వ్యక్తం చేశారు.

## మూసి పరివాహక ప్రాంతం లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## జిహెచ్ఎంసి సర్కిల్ 14 డిప్యూటీ కమిషనర్ ఉమా ప్రకాష్





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**జిహెచ్ఎంసి సర్కిల్ 14 మూసి పరివాహక ప్రాంతం లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

నగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో మూసీ నది ఉవేత్తిన ప్రవహిస్తుంది. దీంతో జిహెచ్ఎంసి గోషామహల్ సర్కిల్-14 డిప్యూటీ కమిషనర్ ఉమా ప్రకాష్ ఆదేశాల మేరకు శుక్రవారం సర్కిల్ పరిధిలోని పరిధిలో శివాజీ బ్రిడ్జి,ముస్లిం జంగ్ బ్రిడ్జి మూసీ నది పక్కన ఉన్న ప్రజలను యు సి డి అధికారులు పిఓ శ్రీహరి , సీఓ సమ్మయా లు ప్రజలను అప్రమత్తం చేశారు.అనంతరం ప్రజలకు పునరావాస కేంద్రం గుడెకి కబర్ కమిటీ హాల్ లో పునరావాస కేంద్రాం ఏర్పాటుచేసి వారిని సాయంత్రం పునరావాస కేంద్రానికి తరలించారు.

ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పారు.


## ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 80వ సమావేశాలకు వెళ్లిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ట్రంప్‌తో భేటీ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26(భారత్ సమాచార్)ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు తానే కృషి చేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే 50 సార్లు గొప్పలు చెప్పుకోగా దీనికి పాకిస్థాన్ ప్రధాని కూడా తోడయ్యారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 80వ సమావేశాలకు వెళ్లిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ట్రంప్‌తో భేటీ తర్వాత కాల్పుల విరమణపై ఆయన చేస్తున్న మాటలకు వత్తాసు పలికారు. షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యలను ఓ ప్రకటనలో పాకిస్థాన్ కూడా ధ్రువీకరించింది. ఓవల్ కార్యాలయంలో ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ భేటీ అయినట్టు తెలిపింది. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణను సులభతరం చేసినందుకు అధ్యక్షుడు ట్రంప్ ధైర్యమైన, నిర్ణయాత్మక నాయకత్వాన్ని షెహబాజ్ షరీఫ్ ప్రశంసించారని పేర్కొంది. గాజాలో వివాద పరిష్కారానికి చొరవను ప్రశంసించారని తెలిపింది. ఈ సమావేశంలో పాకిస్థాన్-అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిగినట్టు పేర్కొంది. పాకిస్థాన్?లోని కీలక రంగాల్లో అమెరికా పెట్టుబడులు పెట్టాలని కోరినట్లు వెల్లడించింది. ముఖ్యంగా భద్రత, ఇంటిలిజెన్స్? సహకారం అందించాలని కోరింది. త్వరలోనే పాకిస్థాన్?లో పర్యటించాలని ట్రంప్?ను ప్రధాని షరీఫ్ ఆహ్వానించినట్లు ప్రకటనలో పేర్కొంది.

అంతకుముందు అమెరికా కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 4.52 గంటలకు పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ బృందం వైట్‌హౌస్‌కు చేరుకుంది. ఆ సమయంలో ట్రంప్ మీడియాతో మాట్లాడుతుండడంతో దాదాపు గంట పాటు అమెరికా అధ్యక్షుడి కోసం పాక్ నేతలు ఎదురుచూశారు. అటు మీడియాతో మాట్లాడిన ట్రంప్, పాక్ ప్రధాని షరీఫ్ గురించి ప్రస్తావిస్తూ ఆయనో గొప్ప నేత, గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. అనంతరం ఓవల్ ఆఫీసుకు వెళ్లి పాక్ ప్రధానితో ట్రంప్ భేటీ అయ్యారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, పాక్? ఆర్మీ చీఫ్? మునీర్? కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే, మీడియాకు అనుమతి ఇవ్వకపోవడంతో ఈ భేటీలో వీరు ఏం చర్చించారన్న దానిపై స్పష్టత లేదు.మరోవైపు భారత్- పాక్‌ల మధ్య తానే యుద్ధం ఆపానంటూ ట్రంప్ చేస్తున్న వాదనలను భారత్ ఖండిస్తూనే ఉంది. ఈ వ్యవహారంలో అమెరికా పాత్ర లేదని భారత్ చాలా సార్లు స్పష్టం చేసింది. భారత్, పాక్‌ల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని ప్రధానమంత్రి మోదీ సైతం స్పష్టం చేశారు. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, ఇందులో మధ్యవర్తి ఎవరూ లేరని తేల్చిచెప్పారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడికి ఫోన్‌లో చెప్పానని ప్రధాని వివరించారు. పార్లమెంటులో 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ సందర్భంగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఇదే విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 22 నుంచి జూన్ 17 వరకు ప్రధాని మోదీ, ట్రంప్‌ల మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదని స్పష్టం చేశారు. ఆ తర్వాత ట్రంప్ కూడా ఈ ఒప్పందంలో తన జోక్యమేమీ లేదని, ఆ రెండు దేశాలే ఉద్రిక్తతలనుపరిష్కరించుకున్నాయని తెలిపారు. అనంతరం తిరిగి మళ్లీ తానే యుద్ధం ఆపనంటూ వ్యాఖ్యానించారు.

## 250 ఎకరాల మెట్రో భూములపై కాంగ్రెస్ నేతల కన్ను మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంపై కేంద్రం విచారణ జరపాలి:కేటీఆర్




హైదరాబాద్, సెప్టెంబర్ 26, 250 ఎకరాల మెట్రో భూములపై కాంగ్రెస్ నేతల కన్ను మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంపై కేంద్రం విచారణ జరపాలి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని కేటీఆర్ అన్నారు. తాము దిగిపోయే నాటికి హైదరాబాద్ మెట్రో దేశంలో రెండో అతిపెద్ద వ్యవస్థని, తాము అధికారంలో ఉన్నప్పుడే శంషాబాద్? ఎయిర్‌పోర్టు మెట్రోకు కూడా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. గతంలో ఓఆర్‌ఆర్‌ను వైఎస్ నిర్మించినపుడు ఒక మంచి పని చేశారని, దాని పక్కన కొంత భూమి అదనంగా వదిలారని పేర్కొన్నారు.

400 కిలో మీటర్ల మేర మెట్రో విస్తరణకు కేసీఆర్ ప్రణాళికలు రచించారని, దశలవారీగా మెట్రో విస్తరణకు గతంలో బీఆర్?ఎస్? హయాంలోని కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. రేవంత్ రెడ్డి రాగానే అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారని మండిపడ్డారు. తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేదని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణ ఇబ్బంది కూడా లేదని తెలిపారు.ఎయిర్‌పోర్టు మెట్రో కొనసాగించాలని ఎల్ అండ్ టీ కంపెనీ కోరిందని, మెట్రో కొనసాగించాలని ఎల్ అండ్ టీ కోరినా సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకోలేదని ఆరోపించారు. అప్పటి నుంచే సీఎం రేవంత్ రెడ్డి, ఎల్ అండ్ టీ కంపెనీ మధ్య గొడవ మొదలైందని తెలిపారు. రేవంత్‌రెడ్డి కారణంగా ఎల్ అండ్ టీ చాలా ఇబ్బంది పడిందని, ఆయన వైఖరి వల్లే వెళ్లిపోతోందని దుయ్యబట్టారు. అనేక కష్టాలు ఎదుర్కొని ఎల్ అండ్ టీ మెట్రోను నడిపిందన్నారు. ప్రభుత్వానికి మాయని మచ్చ ఎల్ అండ్ టీ నిష్క్రమణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చని, పెట్టుబడిదారులను సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరిస్తున్నారని ఆరోపించారు. పారిశ్రామికవేత్తలను జైలులో వేస్తానని రేవంత్‌రెడ్డి బెదిరిస్తూ, నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎల్ అండ్ టీ యాజమాన్యం తమకు చుట్టాలు, బంధువులు కాదన్న కేటీఆర్ వారి పట్ల రేవంత్‌రెడ్డి పగ ఈనాటిది కాదని విమర్శించారు.

మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు ఉచితంగా చేస్తామని ఎల్ అండ్ టీ చెప్పిందని, అలా చెప్పడమే రేవంత్‌రెడ్డికి నచ్చలేదని అన్నారు. మేడిగడ్డ నుంచి మెట్రో వరకు ఎల్ అండ్ టీని రేవంత్‌రెడ్డి వేటాడుతున్నారని, తమ కాంట్రాక్టుల పందేరానికి ఎల్ అండ్ టీ అడ్డు వస్తుందా? అని ప్రశ్నించారు. తనకు వంతపాడలేదని ఎల్ అండ్ టీపై రేవంత్‌రెడ్డి కక్షగట్టారని, సాంకేతిక అంశాల సాకుతో కాంట్రాక్టులు రాకుండా చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పగబట్టి ఎల్ అండ్ టీని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారని దుయ్యబట్టారు.

మెట్రో భూములపై కాంగ్రెస్ నేతల కన్ను రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయంతో రూ.15 వేల కోట్ల భారం పడిందని, ఖజానా ఖాళీ అని చెప్పే రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ఎల్ అండ్ టీకి 2070 వరకు అవకాశం ఉన్నా ముందే వెళ్లగొట్టారన్న కేటీఆర్ వారికే చెందిన మైండ్ ట్రీ సంస్థ కూడా వెళ్లిపోయే ప్రమాదం ఉందన్నారు. 250 ఎకరాల మెట్రో భూములపై కాంగ్రెస్ నేతల కన్నుపడిందని, మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంపై కేంద్రం విచారణ జరపాలని ఆయన కోరారు

## "తెలంగాణ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 26తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ క్రమంలో శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సహా ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రావడంతో ఇక ఎన్నికల నగారా మోగడమే ఆలస్యమని తెలుస్తోంది. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ప్రణాళికను ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ విడుదల చేసింది. తెలంగాణలో 12,760 పంచాయతీలు, 1,12,534 వార్డులు, 565 జడ్పీటీసీలు, 5,763 ఎంపీటీసీ స్థానాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. అనంతరం పరోక్షంగా 565 మండల పరిషత్‌లు, 31 జిల్లా పరిషత్‌లకు ఛైర్‌పర్సన్ల ఎన్నికలను నిర్వహిస్తామని పేర్కొంది."

# అఖండ ఆన్ ఫైర్

విజయవాడ, సెప్టెంబర్ 26, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఏదో కొంత ఫ్రస్టేషన్ లో ఉన్నట్లు కనిపిస్తుంది. ఆయన సినీ ఇండ్రస్ట్రీలో తనకంటే జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని ఆయన కొంత అసహనం వ్యక్తం చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం చాలా తక్కువ. ఆయనకు రాజకీయాలకంటే సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అయితే గత కొద్ది రోజుల నుంచి నందమూరి బాలకృష్ణ శాసనసభ సమావేశాలకు హాజరవుతున్నారు. ఆయనలో ఉన్న కోపాన్ని సమావేశాల్లో వెళ్లగక్కారు. తనలో దాచిపెట్టుకున్న అసహనాన్ని సభలో వెళ్లగక్కేందుకు బాలకృష్ణ ఏమాత్రం వెనకాడ లేదు. నిజానికి నందమూరి బాలకృష్ణ ఏదున్నాసూటిగా మాట్లాడతారంటారు. ఆయన అభిమానుల విషయంలోనూ అదే రేంజ్ లో తన అభిమానాన్ని కానీ, తన అసహనాన్నివ్యక్తం చేస్తారు. కొన్నిసార్లు అభిమానులపై చేయి చేసుకుని వివాదలో చిక్కుకున్నారు. అలాంటి నందమూరి బాలకృష్ణ ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో చిరంజీవి, జగన్ పై తీవ్ర వ్యాఖ్యలుచేయడం కూడా అదే కారణమని తెలుగుదేశం పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే జనసేనకు చెందిన మంత్రి కందుల దుర్గేష్ పై కూడా ఆయన మండిపడ్డారు. అలాగే కామినేని శ్రీనివాస్ తీరుపై కూడా నందమూరి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు కారణాలు కూడా ఉన్నాయి. నందమూరి బాలకృష్ణ రాజకీయంగా ఎలాంటి పదవి కోరుకోరు. కానీ తనకు ప్రాధాన్యత కోరుకోవడంలో మాత్రం ముందుంటారు.అదే ఈరోజు జరిగింది. శాంతి భద్రతల విషయంలో అసెంబ్లీలో జరిగిన చర్చలో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్ ను సినీ ప్రముఖులు కలిసేందుకు వచ్చారని, అయితే అప్పుడు జగన్ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడంతో ఇంటికి వచ్చిన సినీ ప్రముఖులు నాటి సినీ ఫొటోగ్రఫీ మంత్రి పేర్ని నానికి చెప్పారు. తర్వాత తాను ఇంతమందిని తీసుకు వస్తే ఎందుకు ఆయన కలవడం లేదని గట్టిగా అడిగిన తర్వాత జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారని కామినేని శ్రీనివాస్ తఅన్నారు. దీనికి నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ కామినేనిశ్రీనివాస్ అసెంబ్లీలో అబద్ధాలు చెబుతున్నారన్నారు. చిరంజీవి గట్టిగా మాట్లాడితే నాడు సైకో జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారనడం అబద్ధమని తెలిపారు. చిరంజీవి కాదు గదా ఎవరూ అడగలేదని నందమూరి బాలకృష్ణ గట్టిగా అన్నారు. చుక్కలు చూపిస్తున్నారుగా తొమ్మిదో ప్లేస్ లోనా? అలాగే ఫిలిం డెవలెప్ మెంట్ కోసం జాబితాను తయారు చేయాలని తనకు ఒక ఆహ్వాన పత్రం వచ్చిందని, అందులో తన పేరును తొమ్మిదో సంఖ్యలో ఉందని నందమూరి బాలకృష్ణ అన్నారు. నా పేరును తొమ్మిదో ప్లేస్ లో చేర్చిందెవరు? మమ్మల్ని గౌరవించరా? అంటూ ప్రస్తుత టూరిజం సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను నేరుగా సభలో ప్రశ్నించారు. బాలయ్య సభలో ఇలా వ్యవహరించడానికి తనలో ఇన్నాళ్లు దాచుకున్న బాధను అసెంబ్లీలో వెళ్లగక్కారన్నారు. తాను పవన్ కల్యాణ్ కంటే రాజకీయంగా, సినీరంగలో సీనియర్ నని నందమూరి బాలకృష్ణ చెప్పీ చెప్పకుండానే సభలో ఉన్న అందరికీ చెప్పే ప్రయత్నం చేశారని సభలో ఉన్న ఎమ్మెల్యేలు చర్చించుకుంటును?నారు.

# ఏపీకి క్యూ కడుతున్న ఐటీ సంస్థలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 26,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో అంతర్జాతీయ సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు ఐటీ సంస్థలు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ క్యాంపస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా మరో అంతర్జాతీయ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. యాక్సెంచర్ సంస్థ ఏపీలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వెల్లడించింది. విశాఖపట్నం వేదికగా యాక్సెంచర్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు రాయిటర్స్ సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నాయని.. అనుమతులు లభించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది.మరోవైపు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం వాటికి 99 పైసలకే ఎకరం చొప్పున భూములు కేటాయించింది. ఈ నేపథ్యంలోనే యాక్సెంచర్ సంస్థ కూడా విశాఖలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖలో పది ఎకరాలు భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. యాక్సెంచర్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై యాక్సెంచర్ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మరోవైపు విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల రాకతో 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ 183 మిలియన్ డాలర్లు, టీసీఎస్ 154 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నాయి. అటు తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ తర్లువాడలో ఏర్పాటు చేయనుంది.

ఆ రకంగా విశాఖపట్నానికి ఐటీ సంస్థలు తరలి వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇక గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్స్ తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. మొత్తానికి ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి.

# ఏపీలో 23వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

అనంతపురం సెప్టెంబర్ 26, సత్యసాయి జిల్లాలో 23 వేల ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కానుంది. కొడికొండ చెక్‌పోస్టు వద్ద లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు కేటాయించిన భూములను కలుపుతారు. 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తోంది. బెంగళూరుకు దగ్గరగా ఉండటంతో ఐటీ పరిశ్రమలకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. భూసేకరణకు ప్రభుత్వం రూ.2 వేల కోట్లు మంజూరు చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో మరో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకానుంది. ఏకంగా 23వేల ఎకరాల్లో ఈ మెగా పార్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో కొడికొండ చెక్‌పోస్టు సరిహద్దులో ఈ పార్కు ప్లాన్ చేస్తుండగా.. లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు గతంలో కేటాయించిన భూములను కూడా ఇందులో కలుపుతారు. మొత్తం 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ సంస్థ ఈ పార్కుకు మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తోంది. లేపాక్షికి గతంలో ఇచ్చిన 8,844 ఎకరాలు పోగా మిగిలిన భూమిని సేకరిస్తున్నారు. టేకులోడు దగ్గర 2 వేల ఎకరాల భూమిని సేకరించేందుకు ఏపీఐఐసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ పార్కులో స్పేస్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్, ఐటీ వంటి పరిశ్రమలు ఉంటాయి. అధికారులు ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విశాఖ నగరానికి మాస్టర్‌ప్లాన్ అందించిన లీ అండ్ అసోసియేట్స్ సంస్థకు మాస్టర్ ప్లాన్ బాధ్యతను అప్పగించారు.ఈ భారీ పారిశ్రామిక పార్కు కోసం దాదాపు 14 వేల ఎకరాల భూమిని సేకరించాలని ఏపీఐఐసీ భావిస్తోంది. భూమి సేకరణకు రూ.800 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. దీనికోసం ఏపీఐఐసీ వివిధ ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం కూడా రూ.2 వేల కోట్ల రుణం తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. భూమి సేకరణ బాధ్యతను ఏపీఐఐసీకి అప్పగించారు. ఒక్కో ఎకరాకు రూ.7 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు పరిహారం చెల్లించాలని అనుకుంటున్నారు. భూముల ధరలు ఆ ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ దీనికి సంబంధించిన ప్రతిపాదనను ఏపీఐఐసీకి పంపారు. త్వరలోనే భూసేకరణ ప్రక్రియ మొదలు కానుంది.

# అమరావతిలో సీఆర్డీఏ సొంత భవనం

అమరావతి సెప్టెంబర్ 26,అమరావతి సరికొత్త సంచలనాలకు వేదికగా మారుతోంది. అమరావతి లోని సచివాలయ ప్రాంగణంలో 16,000 మందికి పైగా ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేయనున్నారు. ఇప్పటికే రాష్ట్రం నలుమూలల నుంచి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు, వారి కుటుంబ సభ్యులు అమరావతి చేరుకున్నారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలను ఎక్కువమంది పరిశీలించారు. ఈ కార్యక్రమంతో అమరావతి పునర్నిర్మాణ పనుల గురించి, అక్కడ ప్రగతి గురించి మరింత ప్రచారం జరగనుంది. సాధారణంగా విద్యాధికులు, ఉద్యోగులు కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు భారీ డీఎస్సీ నియామకంతో అభ్యర్థులు సైతం సంతృప్తితో ఉన్నారు. కచ్చితంగా వారు అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో సానుకూల ప్రచారం చేస్తారని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అందుకే అమరావతి కేంద్రంగా నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అమరావతిలో సిఆర్డిఏ కార్యాలయంఅందుబాటులోకి వచ్చింది. దసరాకు ఈ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అడుగడుగునా ఆధునిక నిర్మాణ శైలి, ఆకట్టుకునే ఇంటీరియర్స్, సిబ్బంది కోసం వర్క్ స్టేషన్లు.. ఇలా సకల సౌకర్యాలతో సిఆర్డిఏ ప్రధాన కార్యాలయం సిద్ధమవుతోంది. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన.. రాయపూడి సమీపంలో ఈ భవనం దాదాపు పూర్తయింది. అమరావతిలో నియామక పత్రాలు అందుకునేందుకు వచ్చిన అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు సీఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. మిగతా నిర్మాణాలను సైతం చూస్తున్నారు.అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షించేది సిఆర్డిఏ. అటువంటి విభాగానికి ప్రత్యేక భవనం ఉండాలని భావించింది టిడిపి ప్రభుత్వం. సిఆర్డిఏ ప్రాజెక్టు కార్యాలయ పనులు ప్రారంభించింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి. కానీ 2024 ఎన్నికల కు ముందు వైసీపీ ప్రభుత్వం హడావిడి చేసింది. కానీ పూర్తి చేయలేకపోయింది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి పునర్నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఎక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. పది నమూనాలు తయారు చేసి వెబ్సైట్లో ఉంచారు. ప్రజల నుంచి ఓటింగ్ కోరారు. ఎక్కువమంది ఏ నమూనాకు ఓటు వేశారో దాని ప్రకారం భవనం ఎలివేషన్ రూపొందించారు. కార్యాలయ ముఖద్వారానికి సంబంధించి లైటింగ్ డిజైన్ సైతం ఓటింగ్ పెట్టారు. అయితే సి ఆర్ డి ఏ భవనం లో ప్రతి విభాగం ప్రత్యేకమైనదే. కార్యాలయం ముందు భాగంలో ఎత్తైన జాతీయ జెండా పోస్ట్ ఏర్పాటు చేశారు. శబ్దాన్ని నియంత్రించేందుకు అంతర్గతంగా బాఫీల్ సీలింగ్ నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం అమరావతిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ దసరాకు భవనం ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అమరావతిలో ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకునేందుకు వెళ్తున్నవారు భవనాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు.

# పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్

ఏపీ, తెలంగాణకు వాయుగుండం ముప్పు పొంచి ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేడు వాయుగుండంగా బలపడి.. 27వ తేదీన దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాన్ని దాటే అవకాశముందని అంచనా వేసింది. ఈ మేరకు రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించింది.

# కొత్తగా కారవాన్ పార్క్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 26, రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా లంబసింగి వద్ద కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే తాజంగి సమీపంలో భూమిని గుర్తించగా.. పర్యాటక శాఖ సీనియర్ అధికారులు ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించి కారవాన్ పార్కు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కారవాన్ పార్కుల ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలనేది ప్రభుత్వం ఉద్దేశం.ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు.

ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది.

ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో మూడు చోట్ల, రంపచోడవరంలో రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేనుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.

# కోళ్లలతో నిండిపోయిన పోలీస్ స్టేషన్

ఏలూరు, సెప్టెంబర్ 26, పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పోలీస్ స్టేషన్ కోడిపుంజులతో నిండిపోయింది. కోడిపుంజుల కొక్కొరొక్కో శబ్దాలతో ఆకివీడు పోలీస్ స్టేషన్ మార్మోగింది. దీంతో స్టేషన్‌కు వచ్చిన వారంతా ఈ దృశ్యాన్ని ఆసక్తిగా గమనించారు. అయితే గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో కోడిపుంజుల చోరీలు జరుగుతున్నాయి. దీనిపై కోడిపుంజుల పెంపకందారులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ చేపట్టిన పోలీసులు ఓ దొంగను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఇలా స్టేషన్‌లో ఉంచారు.సాధారణంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఏం కనిపిస్తాయ్.. పోలీసులు, ఖాకీ చొక్కాలు, ఖైదీలు, నిందితులు, బాధితులు ఇలా వీరంతా కనిపిస్తారు.. తమ సమస్యలు చెప్పుకునేందుకు కొందరు.. తమను ఇబ్బంది పెడుతున్న వారి గురించి ఫిర్యాదులు చేసేందుకు మరికొందరు.. న్యాయం కావాలని కొందరు, అన్యాయం చేస్తున్నారని మరికొందరు.. పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తూ ఉంటారు. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరిస్తూ సమాజంలో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుంటారు పోలీసులు.. కానీ అదేం విచిత్రమో.. ఆ పోలీస్ స్టేషన్‌కు వెళ్తే మాత్రం కోడిపుంజులు దర్శనమిస్తున్నాయి. కొక్కొరొక్కో అనే శబ్దాలతో పోలీస్ స్టేషన్ ప్రాంగణం మార్మోగుతోంది.. అదేంటీ పోలీస్ స్టేషన్‌లో కోడిపుంజులు ఏం చేస్తున్నాయనేదీ తెలుసుకోవాలంటే పూర్తి కథనంలోకి వెళ్లాల్సిందే.పశ్చిమగోదావరి జిల్లా.. అతిథి గౌరవాలకు, సంక్రాంతి పండగ శోభకు పెట్టింది పేరు. ఇక కోడిపందేల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంక్రాంతి పండుగ మూడు రోజులు బరిలోకి దిగి కోడి తొడకొట్టాల్సిందే. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో కోడిపుంజుల పెంపకం ఎక్కువ. అయితే ఈ మధ్యకాలంలో జిల్లాలో కోడిపుంజుల చోరీలు మొదలయ్యాయి. ఆకివీడు , చెరుకుమిల్లి, అయిభీమవరం, పెదకాపవరం, కాళ్ల ఉండి మండలాల పరిధిలో గత కొన్ని రోజులుగా మేలు జాతి రకపు కోడి పుంజులు దొంగతనానికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో కోడి పుంజుల పెంపకందారులు తమ కోడిపుంజులను ఎవరో దొంగలు చోరీ చేశారంటూ పోలీసులను ఆశ్రయించారు. సుమారుగా 50 కోడిపుంజులను దొంగతనం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు ఈ కోడిపుంజుల దొంగల మీద ప్రత్యేక దృష్టి సారించారు. ఆకివీడు ఎస్సై నాగరాజు ఈ కేసును విచారించారు. ఈ క్రమంలోనే కోడిపుంజులను చోరీ చేస్తు?న్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ 27 కోడిపుంజులను ఆకివీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచారు. దీంతో పోలీస్ స్టేషన్ ప్రాంగణమంతా కోడిపుంజుల కొక్కొరొక్కోలతో మార్మోగుతోంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిపోయే వారు కూడా వీటిని ఆసక్తిగా చూస్తున్నారు. స్వాధీనం చేసుకున్న కోడిపుంజుల యజమానులకు తిరిగి వాటిని అప్పగించే వరకూ ఈ బాధలు తప్పేట్లు లేవని పోలీసులు అనుకుంటున్నారట.

# మంత్రులను నిలదీస్తున్న ఎమ్మెల్యేలు

విజయవాడ, సెప్టెంబర్ 26, ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. మరోవైపు శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే వాయిస్ వినిపిస్తోంది. శాసనసభకు మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభలో అడుగు పెడతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. ఈ తరుణంలో విపక్షం లేకపోవడంతో శాసనసభ అంత రక్తి కట్టించడం లేదు. అయితే గత రెండు రోజులుగా జరుగుతున్న సమావేశాల తీరు చూస్తుంటే మాత్రం.. అధికార కూటమిలోనే కొన్ని పార్టీలు ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు జనసేన మంత్రులను.. టిడిపి మంత్రులను జనసేన ఎమ్మెల్యేలు ప్రశ్నలు సంధిస్తున్నారు. శాఖల పరమైన వైఫల్యాలను ఎండగడుతున్నారు. నిలదీసినంత పని చేస్తున్నారు. అయితే ప్రజా సమస్యల రూపంలోనే ఈ ప్రశ్నలు లేవనెత్తుతుండగా.. ఈ ప్రభావం కూటమిపై పడుతుందన్న ఆందోళన అన్ని పార్టీల్లో ఉంది.కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మరో 15 ఏళ్ల పాటు కూటమి ఇలానే కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తేల్చి చెబుతున్నారు. అయితే దీనిపై ఎక్కడైనా జనసేన నేతలు మాట్లాడితే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. కూటమి ధర్మానికి విఘాతం కల్పించిన చాలామంది ఇన్చార్జిలపై వేటు వేశారు కూడా. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితిని అదుపులోకి తెచ్చినా.. శాసనసభలో వ్యవహారం చూస్తుంటే మాత్రం రెండు పార్టీల మధ్య సమన్వయం దెబ్బతింటుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒకరిపై ఒకరు ప్రశ్నలు వేసుకుంటూ సమాధానాలు రాబెడుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది ఎమ్మెల్యేల తడబాటు కూడా కనిపిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో.. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం. రెండు రోజుల కిందట శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై విమర్శలు చేశారు. ఏదైనా పనిపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను సంప్రదిస్తే.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావాలని చెబుతున్నారని.. ఇదేం తీరు అని ప్రశ్నించారు. అయితే దీనిపై పవన్ కళ్యాణ్ సైతం సానుకూలంగా స్పందించారు.

సరైన జవాబు ఇచ్చారు. అయితే టిడిపి ఎమ్మెల్యే ఏకంగా డిప్యూటీ సీఎం ను ప్రశ్నించడం ఏంటనేది జనసైనికుల నుంచి వినిపిస్తున్న మాట. బోండా ఉమా ఉద్దేశపూర్వకంగానే ప్రశ్నించారని.. గతంలో కూడా పవన్ కళ్యాణ్ పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలను గుర్తు చేస్తున్నారు

జనసైనికులు.టిడిపి సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిరేషన్ మాఫియా పై మాట్లాడారు. పౌర సరఫరాల శాఖ పనితీరు మెరుగు పడలేదని ఆక్షేపించారు. రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం గత ప్రభుత్వ వైఖరిని అనుసరిస్తోందని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దీంతో ఇరకాటంలో పడ్డారు. వాస్తవానికి పౌరసరఫరాల శాఖ మంత్రిగా నాదెండ్ల మనోహర్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. రేషన్ బియ్యం మాఫియాను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు ఉపకమిస్తున్నారు. అయినా సరే సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి అలా వ్యాఖ్యలు చేయడం ఏంటని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే చేశారని అనుమానిస్తున్నారు.ఇంకోవైపు తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి మంత్రులకు భిన్న ప్రశ్నలు వేశారు. వారి శాఖల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో రహదారులు బాగా లేవని.. కాంట్రాక్టర్ను అడిగితే గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లిస్తే రోడ్ల మరమ్మత్తులు చేపడతామని అన్నారని.. మన ప్రభుత్వం రహదారులను బాగు చేయకపోతే ప్రజల్లో చెడ్డ పేరు తెచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా రహదారులు మెరుగు పడటం లేదని జనసేన ఎమ్మెల్యే వ్యాఖ్యానించి ప్రభుత్వాన్ని ఇరకాటం లో పెట్టారు. అయితే ఇవి ప్రజా సమస్యలుగా చూస్తే పర్వాలేదు.. కానీ మిత్రపక్ష మంత్రులపై నిలదీసినంత పని చేస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. ఇది ఎంతవరకు వెళ్తుందో నన్న అనుమానం కలుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## ఓజీ" విడుదలను ఘనంగా జరుపుకున్న యూకే జనసేన

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారి తాజా చిత్రం " ఓజీ " విడుదల సందర్భంగా, యూకే జనసేన టీం యునైటెడ్ కింగ్డమ్లోని లండన్ హౌన్స్లో, బర్మింగ్హామ్, కోవెంట్రీ, మ్యాంచెస్టర్, స్కాట్లాండ్ ఎడిన్బరో, నాటింగ్హామ్ నగరాలలో ఘనమైన అభిమానుల వేడుకలను నిర్వహించింది.

ఈ కార్యక్రమాలలో యూకే జనసైనికులు, వీరమహిళలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానుల అండతో ఓజీ హుడీస్, షర్ట్స్, టీ-షర్ట్స్ వంటి మెర్చండైజ్ విక్రయం జరిగింది. ఈ ద్వారా 1.5 లక్షల రూపాయలు సేకరించబడ్డాయి.

ఈ మొత్తాన్ని త్వరలోనే "నా సేన కోసం నా వంతు" కార్యక్రమం కింద జనసేన పార్టీ నాయకులు నాగబాబు కి అందజేయనున్నారు.

# ఇజ్జత్ తీసుకుంటున్న ట్రంప్

2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. దీంతో అమెరికన్ల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పడినట్లయింది. పాలన పిచ్చోడి చేతిలోకి చేరింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో తెలియడం లేదు. అమెరికా ఫస్ట్ అంటూ వారికి మేలు కన్నా కీడే ఎక్కువ చేస్తున్నాడు. అమెరికన్ల ఉద్యోగాలు భారతీయులు కొట్టేస్తున్నారన్న అక్కసుతో మొదట భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవద్దని కంపెనీలకు హుకూం జారీ చేశారు. తాజాగా హెచ్?1బీ వీసాల చార్జీలు లక్ష డాలర్లకు పెంచాడు.

మరుసటి రోజే ఈ రూల్ కొత్తవారికే అని సవరించాడు. తాజాగా హెచ్?1బీ లాటరీ విధానంలోనూ మార్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈ కొత్త ప్రతిపాదనలు ఉన్నత నైపుణ్యం ఉన్న విదేశీ నిపుణుల ఎంపికకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, స్థానిక అమెరికన్ ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందుతున్నాయి. ఈ సంస్కరణలు లాటరీ విధానాన్ని సమూలంగా మార్చడం, వేతన స్థాయి ఆధారంగా దరఖాస్తులను వర్గీకరించడం వంటి కీలక అంశాలను కలిగి ఉన్నాయి.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ప్రస్తుత లాటరీ విధానాన్ని తొలగించి, ఉన్నత నైపుణ్యం గల విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ కొత్త విధానం కింద దరఖాస్తుదారుల వేతన స్థాయిని ఆధారంగా చేసుకుని నాలుగు వర్గాలుగా (లెవల్?1 నుంచి లెవల్4) విభజించి, ఉన్నత వేతనం పొందే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ చర్య ద్వారా అమెరికన్ ఉద్యోగులకు పోటీని తగ్గించి, అధిక నైపుణ్యం గల విదేశీయులను మాత్రమే ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కొత్త నిబంధనలు 2026 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తే, హెచ్?1బీ ఉద్యోగులకు చెల్లించే వేతన వ్యయాలు గణనీయంగా పెరుగుతాయని డీహెచ్ఎస్ అంచనా వేసింది.

2026లో ఈ వ్యయం 502 మిలియన్ డాలర్లకు చేరుతుందని, ఆ తర్వాత 2027లో 1 బిలియన్ డాలర్లు, 2028లో 1.5 బిలియన్ డాలర్లు, 2029లో 2 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ పెరుగుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా టెక్నాలజీ, ఇంజనీరింగ్ రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది.ఈ సంస్కరణలను 2026 నుంచి అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే, ఈ మార్పులు అమల్లోకి రావడానికి ముందు ఫెడరల్ రిజిస్ట్రార్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడం, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అధిగమించడం అవసరం. ముఖ్యంగా, ఈ సంస్కరణలు అమెరికన్ కంపెనీలు, విదేశీ నిపుణుల ఆకర్షణపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేది కీలక చర్చనీయాంశంగా ఉంది.హెచ్?1బీ వీసా సంస్కరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం ఆధారిత ఉద్యోగాలను మెరుగుపరచడం, స్థానిక ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా కనిపిస్తున్నాయి.

అయితే, ఈ మార్పులు అమలు చేయడంలో వేతన వ్యయాల పెరుగుదల, కంపెనీలపై ఆర్థిక భారం, విదేశీ నిపుణుల ఆకర్షణలో సమతుల్యతను కాపాడటం కీలకం. ఈ ప్రతిపాదనలు విజయవంతంగా అమలైతే, అమెరికా శ్రామిక శక్తిలో నైపుణ్యం ఆధారిత మార్పులకు బాటలు వేయవచ్చు. మరో వైపు మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెప్టెంబర్ 19, 2025న హెచ్?1బీ వీసాలకు ఏడాదికి లక్ష డాలర్ల ఫీజు విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇది ముఖ్యంగా టెక్ రంగంలోని భారతీయ ?రఐటీ కంపెనీలపై దెబ్బ తీసింది. అయితే, 24 గంటల్లోనే వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసి, ఈ ఫీజు కేవలం కొత్త అప్లికేషన్లకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే ఉన్న వీసాలు లేదా రెన్యూవల్స్‌కు కాదని వివరించింది. తర్వాత ఒక్కసారి చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ మార్పు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వంటి కంపెనీలు అమెరికాలో ఆధారంగా ఉన్న హెచ్?1బీ ప్రోగ్రామ్‌పై ఆధారపడటం వల్ల వచ్చిందని అంచనా. టీసీఎస్ 2025లో 5 వేలకి పైగా హెచ్?1బీ వీసాలు పొందింది, ఇది అమెరికన్ టెక్ జాయింట్స్‌తో పోటీ పడుతున్నది.

ట్రంప్ హెచ్?1బీ వీసా చార్జీల నిర్ణయం తర్వాత, టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, 46 బిలియన్ డాలర్ల విలువైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది 10 లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించేదని అంచనా. రద్దుకు మూడు కారణాలు చూపింది. మొదటిది సేఫ్టీ ? జూన్ 2025లో జరిగిన బోయింగ్ 787 ప్రమాదం (అహ్మదాబాద్‌లో 240 మంది మరణాలు) తర్వాత డ్రెమ్‌లైనర్ల సురక్షితతపై సందేహాలు పెరిగాయి. రెండోది క్వాలిటీ ? బోయింగ్‌లో డీఐఈ (డైవర్సిటీ, ఈక్వాలిటీ, ఇంక్లూజన్) పాలసీలు క్వాలిటీని దెబ్బతీస్తున్నాయని టాటా వాదన. మూడోది జియోపాలిటిక్స్ ? ట్రంప్ 50% టారిఫ్‌లు విధించడం, అమెరికా వ్యాపారం భారత్‌కు లాభదాయకం కాదని. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ, ఎందుకంటే ఇతర కంపెనీలు కూడా ఇదే కారణాలు చెప్పి ఒప్పందాలు రద్దు చేయవచ్చు.ఇదే సమయంలో అమెరికాలోని అమెజాన్, గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు హెచ్?1బీ మార్పుకు వ్యతిరేకంగా స్పందించాయి. అమెజాన్ 10 వేలకుపైగా హెచ్?1బీ వీసాలు పొందిన అగ్రస్థానంలో ఉంది.

ఈ కంపెనీలు ఉద్యోగులకు 'సెప్టెంబర్ 21 ముందు అమెరికాకు తిరిగి వచ్చేయండి' అని మెమోలు జారీ చేశాయి, లేకపోతే రీ?ఎంట్రీ డినైల్ అవుతుందని హెచ్చరించాయి. వాటి భారతీయ ఉద్యోగులు దేశం వదిలేసి భారత్‌లోనే జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్) పెట్టుకుంటామని హానికర పరిణామాలు హెచ్చరించాయి.

ఇది ట్రంప్‌కు దిగిరాక తప్పలేదు, ఎందుకంటే ఈ కంపెనీలు అమెరికా ఎకానమీకు కీలకం.ట్రంప్‌లు భారత్‌తో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేయాలని ఆహ్వానించినప్పటికీ, పీయూష్ గోయల్‌ను పంపకుండా కేంద్రం అతడినే పంపింది. తాత్కాలికంగా భారత్‌కు దెబ్బ తగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం. భారత్ ఏ?1ఆపై ఆధారపడకుండా ఆత్మనిర్భర్‌గా మారుతోంది, ఇది ట్రంప్ పునరాలోచనకు కారణం.ఆత్మనిర్భర్ భారత్ చొరవలో భారత్ స్వయం సమృద్ధి వైపు అడుగులు వేస్తోంది. డీఆర్డీవో 'ప్రాజెక్ట్ కుశా' (ఎస్?500 లెవెల్ ఎయిర్ డిఫెన్స్) అభివృద్ధి చేస్తోంది, 2028 నాటికి డెప్లాయ్ అవుతుంది. డ్రోన్స్.. భార్గవాస్త్ర (స్వార్మ్ డ్రోన్ న్యూట్రలైజేషన్) 2025లో టెస్ట్ అవ్వగా, డీ4 అంటీ?డ్రోన్ సిస్టమ్ పాకిస్తాన్ కాన్ఫ్లిక్ట్‌లో విజయవంతమైంది. యాంటీ?డ్రోన్ టెక్, లేజర్ వెపన్స్ టీపీసీఆర్?2025లో భాగం. సబ్‌మెరైన్స్: 80% ఇండిజినస్ టెక్‌తో అభివృద్ధి. ఎలక్ట్రో మాగ్నటిక్ ఏర్‌క్రాఫ్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎంఏఎల్ ) యుద్ధ నౌకలకు. శాటిలైట్ టెక్‌తో అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తోంది. ఇవి అమెరికా ఆంక్షలు విధిస్తే అమెరికాకే తీవ్ర నష్టం కలిగిస్తాయి.ట్రంప్ హెచ్?1బీ మార్పు భారత?అమెరికా సంబంధాల్లో ఒక మలుపు తిరిగింది, కానీ ఇది భారత్ ఆత్మనిర్భరతను వేగవంతం చేస్తోంది.

టాటా రద్దు, టెక్ హెచ్చరికలు అమెరికా ఎకానమీకు హెచ్చరిక. దీర్ఘకాలంలో, భారత్ స్వయం సమద్ధి ద్వారా అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తుంది, ట్రంప్ పునరాలోచనలకు దారి తీస్తుంది.

# చిరంజీవి వర్సెస్ బాలకృష్ణ





విజయవాడ, సెప్టెంబర్ 26, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నందమూరి బాలకృష్ణ అవకాశం ఇచ్చారా? లేకుంటే మెగాస్టార్ చిరంజీవి అప్పటి ఘటనపై క్లారిటీ ఇచ్చారా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిని అవకాశంగా తీసుకుందా? టిడిపి, జనసేన మధ్య విద్వేషం రెచ్చగొడుతోందా? కాపు, కమ్మ సామాజిక వర్గం మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. అసెంబ్లీలో బాలకృష్ణ ప్రసంగంపై వివాదం రేగిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై చిరంజీవి క్లారిటీ ఇచ్చారు. కేవలం తన ప్రస్తావన తీసుకొచ్చినందుకు మాత్రమే తాను స్పందించినట్లు చెప్పారు. తన సినిమాలతో పాటు ఇతరుల సినిమాల టిక్కెట్లు విషయంలో కూడా తాను మాట్లాడిన విషయాన్ని ప్రస్తావించారు. చిరంజీవి స్పందించిన నాటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకోవాలని ప్రయత్నాలు చేసింది. సహజంగానే మెగా ఫ్యామిలీ, నందమూరి కుటుంబాల మధ్య సినీ ఆధిపత్యం అనేది సహజం. దశాబ్దాలుగా అభిమానులు విడిపోతూ వచ్చారు. కానీ అనూహ్య పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్.. తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్న క్రమంలో రెండు కుటుంబాల మధ్య స్నేహం పెరిగింది. అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాపంగా మారింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ శాసనసభలో ఆ వ్యాఖ్యలు చేయడం.. చిరంజీవి స్పందించడంతో తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరాటపడుతోందిప్రభుత్వ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగింది అన్నది బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్య. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేని ప్రభాస్, మహేష్ బాబు, రాజమౌళి లాంటి వారిని పిలిచి జగన్మోహన్ రెడ్డి అవమానించారని.. అపాయింట్మెంట్ ఇచ్చి.. చాలా దూరం నడిపించారని.. ముందుగా సినిమాటోగ్రఫీ మంత్రి పేర్ని నానితో మాట్లాడాలని సూచించారని.. టిక్కెట్ల ధర పెంపు కోసం అప్పట్లో చాలా అవమానించారని కామినేని అన్నారు. దీనిపై బాలకృష్ణ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. అప్పట్లో కాదు.. ఇప్పుడు కూడా తనకు అవమానం జరిగిందని చెప్పుకొచ్చారు. అంతే తప్ప మెగాస్టార్ చిరంజీవి ప్రస్తావన ప్రత్యేకంగా తీసుకురాలేదు.అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలను నిశితంగా గమనిస్తే.. అప్పట్లో సీఎం జగన్మోహన్ రెడ్డికి కలిసేందుకు తనను పిలిచారని.. తాను రానని చెప్పానని.. ఆ సైకోను కలవడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు బాలకృష్ణ. వెళ్లిన వారికి అవమానం జరిగిందని చెబుతూనే.. తనకు ఇటీవల ఫిలిం ఛాంబర్ వారు సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు పిలిచారని.. ఓ జాబితా తయారు చేశారని.. ఆ జాబితాలో తొమ్మిదో పేరుగా చేర్చి తనను తీవ్రంగా అవమానించారని గుర్తు చేశారు బాలకృష్ణ. తాను ఇదే విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను ఫోన్ చేసి అడిగానని కూడా చెప్పుకొచ్చారు. అయితే అసెంబ్లీలో బాలకృష్ణ చిరంజీవి ప్రస్తావన తీసుకొచ్చేసరికి.. ఆయన స్పందించారు. అప్పట్లో సినీ పరిశ్రమకు అవసరమైన విన్నపాలు చేసేందుకు జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు నిర్ణయించామని.. అపాయింట్మెంట్ కోరితే.. కరోనా నిబంధనలతో కొద్దిమంది మాత్రమే రావాలని కోరారని.. అందుకే ఆ కొద్ది మందితో వెళ్లి కలిసామని క్లారిటీ ఇచ్చారు.ఎప్పుడైతే చిరంజీవి ఆ ప్రకటన చేశారో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూసింది. అప్పట్లో చిరంజీవి చేతులు జోడిస్తూ జగన్మోహన్ రెడ్డికి చేసిన విజ్ఞప్తికి సంబంధించిన ఫోటోలతో పాటు వీడియోలను లీక్ చేసింది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం. అది 2024 ఎన్నికల్లో కూడా ప్రభావం చూపింది. పవన్ కళ్యాణ్ సైతం దీనిని చాలా సందర్భాల్లో ఖండించారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి గల మెగాస్టార్ చిరంజీవితో దండం పెట్టించుకున్న కుసంస్కారి జగన్ అంటూ చాలా సందర్భాల్లో డైరెక్ట్ గా మాట్లాడారు.. పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ మైత్రి ఉంటుందని ప్రకటన చేశారు. మరోవైపు కాపు, కమ్మ సామాజిక వర్గం రెండు కలిసి పని చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆ రెండు పార్టీల మధ్య పొత్తు విచ్ఛిన్నం కావాలి. రెండు కులాల మధ్య కుంపట్లు రేపాలి. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిలో ఉంది. కానీ దీనికి విరుగుడుగా పవన్ కళ్యాణ్ చర్యలు తప్పకుండా ఉంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఓజీ యూనివర్స్ లో ప్రభాస్

హైదరాబాద్, సెప్టెంబర్ 26, భారీ అంచనాల మధ్య ఓజీ ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో తోనే పాజిటివ్ టాక్ ను సంపాదించుకుంది. పవన్ కళ్యాణ్ అభిమానులు అతని నుంచి ఏదైతే కోరుకున్నారో అంతకు మించిన పవర్ ప్యాక్ పర్ఫామెన్స్ తో ఈ సినిమా రావడం సక్సెస్ టాక్ తెచ్చుకోవడం చకచకా జరిగిపోయాయి. మేజర్ సిటీస్ లో నిజానికి నిన్న రాత్రి నుంచి ఈ సినిమా ప్రీమియర్స్ వేస్తున్నారు?మొదటి ప్రీమియర్ తోనే సక్సెస్ ఫుల్ టాక్ వచ్చింది. దసర పండక్కి మరో వారం రోజుల సమయం ఉన్నప్పటికి ఓజీ మూవీ ఈ రోజు రిలీజ్ అయింది. కాబట్టి ఈ రోజే అసలైన దసర అంటూ పవన్ కళ్యాణ్ అభిమానులు థియేటర్ల ముందు రచ్చ రచ్చ చేస్తున్నారు? ఇక ఈ సినిమా దర్శకుడు సుజీత్ మూవీ రిలీజైన సందర్భంగా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. సుజీత్ ని ఉద్దేశిస్తూ ఒక రిపోర్టర్ ఓజీ మూవీని సాహో సినిమాతో కనెక్ట్ చేశారు కదా! మరి పవన్ కళ్యాణ్ ? ప్రభాస్ కాంబినేషన్లో యూనివర్స్ వస్తోందా? అని అడగగా దానికి దానికి సుజీత్ స్పందిస్తూ ప్రభాస్ అన్న నాకు చాలా మంచి స్నేహితుడు? అతనితో సాహో సినిమా చేసినప్పుడు డైరెక్టర్ గా నేనేం చెప్తే అది తూచా తప్పకుండా ఫాలో అవుతూ నాకు బాగా సపోర్ట్ చేశాడు. కాబట్టే 'సాహో' సినిమాను ఆ రేంజ్ లో తీయగలిగాను. ఇక పవన్ కళ్యాణ్ గారితో సినిమా చేయడం అనేది నా చిన్నప్పటి కల?'జానీ' సినిమా నా ఫేవరేట్ మూవీ..ఆ మూవీ చూసిన ప్రతి సారి ఒక్కసారి పవన్ కళ్యాణ్ గారిని కలిస్తే బాగుండు అన్నుకునేవాన్ని.. కానీ ఇప్పుడు ఏకంగా ఆయనతో సినిమా చేసే అవకాశం వచ్చింది. గబ్బర్ సింగ్ సినిమా సమయంలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్ గా థియేటర్లో రచ్చ రచ్చ చేసిన వీడియోలు సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అలాంటి ఒక అభిమానిని అయిన నాకు పవన్ కళ్యాణ్ తో సినిమా చేసే అదృష్టం రావడం అనేది నిజంగా చాలా గొప్ప విషయంఅలాగే మా సినిమాకి పాజిటివ్ టాక్ రావడం కూడా శుభపరిణామం అంటూ ఆయన మాట్లాడాడు? పవన్ కళ్యాణ్, ప్రభాస్ లను కలుపుతూ యూనివర్స్ చేస్తానా? లేదా అనే విషయాలను తొందర్లోనే తెలియజేస్తానని చెప్పాడు. ప్రస్తుతం ఓజీ సినిమా సక్సెస్ ని ఎంజాయ్ చేస్తున్నానంటూ ఆయన చాలా సంతోషంగా చెప్పారు?జానీ, తమ్ముడు రిఫరెన్స్ ని వాడుతూ పాటలను రీమిక్స్ ఎందుకు చేశారు అని అడగగా సుజీత్ మాట్లాడుతూ జానీ సినిమా అంటే నాకిష్టం.. అందుకే ఆ మూవీ రిఫరెన్స్ తో ఏదైనా ఒకటి చేయాలని ఆలోచిస్తే సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిన తర్వాత జానీ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ని అలాగే తమ్ముడు సినిమాలోని 'ట్రావెలింగ్ సోల్జర్' సాంగ్ ని సెట్ చేశాను. సినిమా ఫ్లో ను చెడగొట్టకుండా అవి చాలా బాగా కుదిరాయి. సీన్ ఇంటెన్సుని చెడగొట్టకుండా అద్భుతంగా రావడం దానికి థియేటర్లో ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటం చూస్తుంటే నిజంగా చాలా సంతోషంగా ఉందని చెప్పాడు?

# సర్కారు చేతికి మెట్రో...



హైదరాబాద్, సెప్టెంబర్ 26, భారత రాష్ట్ర సమితి కొద్ది రోజులుగా చేస్తున్న ప్రచారమే నిజమైంది. హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టి సంస్థ తప్పుకుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఎల్ అండ్ టి సంస్థ సిఎండి, ప్రభుత్వ మధ్య అంగీకారం కుదిరింది. తద్వారా మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి రంగం సిద్ధమైంది. ఎల్ అండ్ టి కి ప్రస్తుతం 13 వేల కోట్ల అప్పు ఉంది. ఈ అప్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టేక్ ఓవర్ చేయనుంది. అంతేకాదు ఎల్ అండ్ టి కి తెలంగాణ ప్రభుత్వం ఏకంగా 2,100 కోట్లు నగదు చెల్లించనుంది..హైదరాబాద్ మెట్రో దశను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ?22 వేల కోట్లతో నిర్మించారు. మెట్రో నిర్మాణం నేపథ్యంలో ప్రభుత్వం కొన్ని ఆస్తులను ఎల్ అండ్ టి సంస్థకు కేటాయించింది. అయితే మొదటి నుంచి కూడా మెట్రో నిర్వహణ విషయంలో ఎల్ అండ్ టి సంస్థ అసంతృప్తిగా ఉంది. అనుకున్న స్థాయిలో టికెట్ల రేట్లు పెంచడానికి ప్రభుత్వం ఒప్పుకోకపోవడం.. ఇతర ఖర్చులు పెరిగిపోవడంతో ఎల్ అండ్ టీ సంస్థ ప్రారంభం నుంచి కాస్త ఇబ్బందిగానే వ్యవహరించింది. ఇటీవలి కాలంలో మెట్రో రెండో దశను నిర్మించడానికి ప్రభుత్వం నేరుగా ముందుకు రావడంతో ఎల్ అండ్ టీ లో అసహనం మరింత పెరిగిపోయింది. దీంతో మొదటి దశ నుంచి తప్పుకోవడానికి తాము సుముఖంగా ఉన్నట్టు ప్రభుత్వానికి తెలియజేసింది. దీంతో ప్రభుత్వం కూడా ఎల్ అండ్ టీ సంస్థ నిర్ణయానికి అంగీకారం తెలిపింది.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో హర్షాన్ని నింపుతుండగా.. గులాబీ నేతలు మాత్రం మండి పడుతున్నారు. రాజకీయంగా ఈ విమర్శల సంగతి ఎలా ఉన్నప్పటికీ.. మెట్రో ను ప్రభుత్వం శ్రద్ధ చేసుకోవడం పట్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే మన దేశంలో మెట్రో కొన్ని నగరాలలో మాత్రమే లాభదాయకంగా ఉంది. మిగతా ప్రాంతాలలో నష్టాలలోనే ఉంది. అందువల్లే ప్రభుత్వం దీనిని సొంతం చేసుకోవడం వల్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. ఇలాంటి స్థితిలో మెట్రోను సొంతం చేసుకోవడం.. ఆ స్థాయిలో డబ్బులు చెల్లించడం సాధ్యమేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎల్ అండ్ టి సంస్థ వల్ల కానప్పుడు.. ప్రభుత్వ మాత్రం ఎలా లాభదాయకంగా మారుతుందనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఆస్తుల నిర్వహణ ప్రభుత్వం చేతికి వస్తే పరిస్థితి మారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ అదే గనుక జరిగితే రేవంత్ తీసుకునే నిర్ణయం గేమ్ చేజర్ అవుతుందని విశ్లేషకులు అంటున్నారు.. ప్రభుత్వం చేతికి మెట్రో వచ్చిన తర్వాత చార్జీలు పెంచుతారా? ఇంకా ఏమైనా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషిస్తారా? లేక సొంతం చేసుకున్న ఆస్తులను విక్రయిస్తారా? ఈ ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభించనుంది.. మరోవైపు మెట్రో రెండవ దశకు కేంద్రం అంతగా ఆసక్తి చూపించని స్థితిలో నిధులు లభ్యత ఎలా సాధ్యమనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

# యూఎన్వోలో ట్రంప్ కి ఘోర అవమానం..!

## వరుసగా 3 సార్లు..

న్యూయార్క్ , సెప్టెంబర్ 26, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఈసారి ఐక్యరాజ్య సమితిపై కోపం వచ్చింది. తనకు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో ఘోర అవమానం జరిగిందని, దీనిపై దర్యాప్తు చేపట్టాలని జఐరా ప్రధాన కార్యదర్శికి లేఖ రాసినట్లు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. యూఎన్వో కార్యాలయంలో వరుసగా 3 సార్లు అవమానం జరిగినట్లు అందులో వెల్లడించారు. మొదట ఎస్కలేటర్‌పై కాలు పెట్టగానే అది ఆగిపోయింది. భార్య మెలనియాతో మెట్లు ఎక్కి వెళ్లామన్నారు. ఆ తర్వాత 15 నిమిషాల పాటు టెలిప్రాంప్టర్ ఆగిపోయింది. ఇక మూడోది ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్. తన ప్రసంగం సమయంలో తన భార్య మెలనియాకు ఒక్క ముక్క కూడా వినిలేదట. ఇవి యాదృచ్ఛికం కాదు. ఖచ్చితంగా నాకు జరిగిన అవమానమే అని తన పోస్టులో వెల్లడించారు.

# అన్నవరం ఆలయ పరిసరాల్లో అగ్నిప్రమాదం

అన్నవరం కాకినాడ జిల్లా అన్నవరం ఆలయ రత్నగిరిపై పడమటి రాజగోపురం వద్ద శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. దుకాణ సముదాయంలో మంటలు చెలరేగి ఫ్యాన్సీ దుకాణంతో పాటు మరో ఐదు దుకాణాలకు వ్యాపించాయి. భద్రతా సిబ్బంది అగ్నిమాపక పరికరాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటనకు విద్యుదాఘాతం కారణమని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం.

# ఈడీ చేతికి సృష్టి కేసు

హైదరాబాద్, సెప్టెంబర్ 26, ఆ మధ్య తెలంగాణలో అక్రమ సరోగసి.. చిన్నపిల్లల అమ్మకం.. చిన్నారుల అక్రమ రవాణా వంటి అభియోగాలతో.. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కు సంబంధించి ఇప్పుడు మరొక విషయం వెలుగులోకి వచ్చింది. అది కాస్త ఏకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులకే దిమ్మతిరిగేలా చేస్తోంది.అక్రమ సరోగసి, చిన్నపిల్లల అక్రమ రవాణా, చిన్నారుల అమ్మకం వంటి అభియోగాలతో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ పై రకరకాల కేసులు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. దర్యాప్తు బదులు పెట్టింది పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కీలక విషయాలను బయటపెట్టింది.. సరోగసీ పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగప్రవేశం చేసింది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ మోసాలు వెలుగులోకి వచ్చిన తర్వాత.. నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కూడా ఈసీఐఆర్‌ను నమోదుచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని తొమ్మిది చోట్ల ఈడీ అధికారులు గురువారం సోదాలు చేపట్టారు. మనీలాండరింగ్ కోణంలో చేపట్టిన ఈ సోదాలు తెలంగాణలోని హైదరాబాద్, ఏపీలోని విజయవాడ, విశాఖపట్టణంలో గల తొమ్మిది సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లు, పలువురు వైద్యుల ఇండ్లలో కొనసాగాయి.సంతానం లేని దంపతుల నుంచి సరోగసీ పేరుతో డాక్టర్ నమ్రత భారీగా నగదు వసూలుచేసినట్టు సిట్ విచారణలో వెల్లడైంది. అబార్షన్ కోసం దవాఖానకు వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లలను డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారని విచారణలో తేలింది. అనంతరం సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారని తేల్చారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్టు సిట్ ఆధికారులు గతంలోనే గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్టణంలో ఫెర్టిలిటీ సెంటర్ల ద్వారా ఈ దందా కొనసాగించారనే ఆరోపణపై విచారణ చేస్తున్నారు.సరోగసి పేరుమీద పిల్లల అక్రమ రవాణా.. మనీ లాండరింగ్ కు పాల్పడినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ గుర్తించింది. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో వేగంగా 500 కోట్ల లావాదేవీలను ఈ సంస్థ జరిపినట్టు గుర్తించింది. అదే కాదు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి నమ్రత మొదట్లో టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ను సక్రమంగా నిర్వహించినప్పటికీ.. ఆ తర్వాత డబ్బు సంపాదన కోసం అడ్డదారులు తొక్కినట్టు సమాచారం. పేద మహిళలను టార్గెట్ చేసి వారిద్వారా సరోగసి నిర్వహించే వాళ్ళని.. పిల్లలను అక్రమంగా రవాణా చేసే వారిని.. సంతానం లేని దంపతులను టార్గెట్గా చేసుకొని.. పిల్లలు ఇస్తామని చెప్పి భారీగా దండుకునేవారని వెలుగులోకి వచ్చింది. అంతేకాదు వసూలు చేసిన డబ్బులు మొత్తం అక్రమ మార్గంలో వివిధ ప్రాంతాలకు తరలించారని సమాచారం.ఇవన్నీ కూడా కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణలో వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో సృష్టి వ్యవహారం మరింత సంచలనంగా మారే అవకాశం కనిపిస్తోంది.

నమ్రత వెనుక ఎవరున్నారు? ఇలా వసూలు చేసిన డబ్బులను ఆమె ఏం చేశారు? ఎక్కడెక్కడ పెట్టుబడులుగా పెట్టారు? ఆమెకు బినామీలుగా వ్యవహరించిన వ్యక్తులు ఎవరు అనే కోణాలలో కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు విచారణ జరుపుతున్నారు. మొత్తంగా చూస్తే సృష్టి వ్యవహారం సాదాసీదా కేసు కాదని.. ఇందులో అనేక సంచలన విషయాలు ముడిపడి ఉన్నాయని తెలుస్తోంది.

# నెగ్గిన రేవంత్ పంతం.. నవీన్ జూబ్లీహిల్స్ టికెట్!

హైదరాబాద్, సెప్టెంబర్ 26, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో కన్నుమూయడంతో.. ఆ నియోజకవర్గంలో ఉపఎన్నిక అనివార్యమైంది. స్థానిక ఎన్నికల కంటే ముందే అక్కడే ఉప ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్లే వేగంగా అడుగులు వేస్తోంది. జూబ్లీహిల్స్ లో భారత రాష్ట్ర సమితి తరఫునుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పోటీలో ఉన్నారు. సహజంగా ఇక్కడ పోటీ కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్య ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దానికి తగ్గట్టుగానే అక్కడ ఈ రెండు పార్టీల అభ్యర్థులే జోరు చూపిస్తున్నారు.గులాబీ పార్టీ అభ్యర్థి ఖరారు కాగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు అనే ఉత్కంఠ ఇప్పటివరకు కొనసాగింది. అయితే ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనేకమంది ఆశావహులు రంగంలో ఉన్నారు. క్రికెటర్ అజారుద్దీన్, ఇంకా కొంతమంది తమ తమ ప్రయత్నాలు చేశారు. అదే అజరుద్దీన్ ను తెలివిగా ముఖ్యమంత్రి తప్పించారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పోటీ నుంచి లేకుండా చేశారు. ఇక మిగతా వారిపై కూడా అదే స్థాయిలో రేవంత్ తన స్టైల్ రాజకీయం ప్రదర్శించారు. దీంతో రేవంత్ కు తిరుగులేకుండా పోయిందిప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫునుంచి నవీన్ యాదవ్ కు టికెట్ లభించినట్టు తెలుస్తోంది. అధికారికంగా మరికొద్ది క్షణాల్లోనే ప్రకటిస్తారని సమాచారం. నవీన్ యాదవ్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. స్థానికంగా ఈయనకు మంచి పేరు ఉంది. పైగా విద్యాధికుడు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం.. కలిసి వస్తాయని తెలుస్తోంది. దీనికి తోడు కవిత కూడా తన తరఫున అభ్యర్థిని పోటీలో ఉంచుతారని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు రెఫరెండం అని గులాబీ పార్టీ నాయకులు అంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను సాధించడం విశేషం.

## తిరుమల కొండపైకి టూ వీలర్స్ కు నో ఎంట్రీ టీటీడీ



తిరుమల తిరుమలో బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టై వీలర్ వాహనాలను మూడు రోజుల పాటు అనుమతించబోమని టీటీడీ బోర్డు వెల్లడించింది. తిరుమలలో 27 రాత్రి 9గం.నుంచి 29వ తేదీ ఉదయం 6గంటల వరకు టూ వీలర్స్ రాకపోకలకు అనుమతి లేదని వాహనాదారులకు సూచించింది. శ్రీవారి గరుడ సేవ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది.

# కేసీఆర్ ను కడిగిపారేసిన కాగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 26, కేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్‌స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి.తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అకేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్ స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి.తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అదే సమయంలో, రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన కేపిటల్ వ్యయం కేవలం రూ.2.55 లక్షల కోట్లతో సరిపెట్టారు. ఈ అసమతుల్యత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి లేనట్లు చూపిస్తుంది. రెవెన్యూ వ్యయంలో 85% జీతాలు, సబ్సిడీలు, నిర్వహణ ఖర్చులకే సరిపోయింది, కొత్త ఆస్తుల సృష్టి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయి. 2014లో రూ.79,880 కోట్లుగా ఉన్న రాష్ట్ర అప్పు, 2023 నాటికి బడ్జెటరీ అప్పులు రూ.3.56 లక్షల కోట్లకు, బడ్జెటేతర అప్పులు రూ.1.98 లక్షల కోట్లతో కలిపి మొత్తం రూ.5.07 లక్షల కోట్లకు చేరింది. జీఎస్‌డీపీలో గ్యారంటీ అప్పులు 10% మించకూడదనే నిబంధనను ఉల్లంఘిస్తూ, తెలంగాణ 15% దాటిన ఏకైక రాష్ట్రంగా నిలిచింది. ఈ అప్పులు కేవలం అభివృద్ధి కోసం కాక, నిర్వహణ ఖర్చుల కోసం కూడా తీసుకోవడం గాడితప్పిన ఆర్థిక వ్యవస్థకు నిదర్శనం.కేసీఆర్ పాలనలో కాళేశ్వరం సింహభాగం నిధులను మింగేసింది. మొత్తం కేపిటల్ వ్యయంలో రూ.లక్ష కోట్లు నీటిపారుదలకు, ప్రధానంగా కాళేశ్వరంపై ఖర్చు చేశారు. సీతారామ, పాలమూరు వంటి ఇతర ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులు కేటాయించారు. దక్షిణ తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాళేశ్వరం బరాజు నిర్మాణంలో అవినీతి, నాణ్యతా లోపాలు రాష్ట్రానికి భారమయ్యాయి.కేసీఆర్ పాలనలో విద్య, వైద్య రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. తొమ్మిదేళ్లలో విద్యపై కేవలం రూ.2,550 కోట్లు ఖర్చు చేయగా, వైద్య రంగంలో సంవత్సరానికి రూ.700 కోట్లు కూడా కేటాయించలేదు. తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు కొత్త పాఠశాలలు, ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణంలో భారీ పెట్టుబడులు పెట్టాయి, కానీ తెలంగాణ వెనుకబడిపోయింది. గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించే ప్రయత్నం కూడా గాలికొదిలేశారు.తెలంగాణలో పరిశ్రమలు, పెట్టుబడులపై దృష్టి సన్నగిల్లింది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా ఉద్యోగాలు సృష్టించాయి, కానీ తెలంగాణలో నిజాం సుగర్స్, రేయాన్స్ వంటి సంస్థలు దుర్వినియోగంతో కుదేలయ్యాయి. ఇక రవాణా రంగంలో కేవలం రూ.19,948 కోట్లు ఖర్చు చేశారు, ఇది ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ. రహదారులు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి భవిష్యత్తు ఉపయోగకరమైన మౌలిక వసతులపై పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి.మిషన్ భగీరథ కింద రూ.38 వేల కోట్లు, హౌసింగ్ కోసం రూ.13 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చూపించినా, ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం గొప్పలు చెప్పినా, అమలు నిరాశాజనకంగా సాగింది. ఇలాంటి పథకాలు ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యాయి. విద్యుత్ రంగంలో రూ.21 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పినా, అదనపు విద్యుత్ సామర్థ్యం చాలా తక్కువగా ఉంది. పవర్ ప్రాజెక్టులు, కారిడార్‌లు వంటివి పెద్దగా ఫలితాలను ఇవ్వలేదు.కేసీఆర్ పాలన తెలంగాణను ఆర్థిక గందరగోళంలోకి నెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అతిగా దృష్టి సారించడం, విద్య, వైద్యం, పరిశ్రమలు, రవాణా వంటి కీలక రంగాలను నిర్లక్ష్యం చేయడం, అప్పుల భారంతో రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టడం తదితర అంశాలను కాంగ్ స్పంగా వెల్లడించింది. తెలంగాణ స్వప్నం ఆర్థిక అస్తవ్యస్తతలో చిక్కుకున్న ఈ దశాబ్దం, రాష్ట్రానికి ఒక హెచ్చరికగా నిలిచింది. ఈ లోపాలను సరిదిద్దుకుని, ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగడం ఇప్పుడు తెలంగాణకు ఉన్న అతిపెద్ద సవాల్.


# బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు...?

హైదరాబాద్, సెప్టెంబర్ 26, రాజకీయాలలో శాశ్వతంగా కొనసాగే స్నేహితులు.. శాశ్వతంగా కత్తులు దూసుకునే శత్రువులు ఉండరు అంటారు. ఈ వాక్యాలు బిజెపి, బీఆర్ఎస్ విషయంలో నిజం అయ్యాయేమోనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. ఎందుకంటే జరుగుతున్న పరిణామాలు అదేవిధంగా ఉన్నాయని వారు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించింది. గులాబి పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ ప్రాంతంలో రెండు పిల్లర్లు కుంగిపోయాయి. అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీపై మేడిగడ్డ తీవ్రమైన ప్రభావాన్ని చూపించింది. తద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.మేడిగడ్డ లోని రెండు పిల్లర్లు కుంగిపోయిన తర్వాత తెలంగాణ రాజకీయాలు సమూలంగా మారిపోయాయి. అప్పటిదాకా పై చేయిగా ఉన్న గులాబీ పార్టీ తగ్గిపోవడం మొదలుపెట్టింది. కాంగ్రెస్ పార్టీ ఊహించని విధంగా అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో విచారణకు ఆదేశించింది.. పీసీ ఘోష్ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందించింది. అందులో కెసిఆర్ చేసిన తప్పులను ప్రస్తావించింది. అయితే ఇక్కడే తెలివిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కేసును తేల్చాలని సిబిఐని కోరారు. రేవంత్ సిబిఐ ని కోరి రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఈ విషయంలో కేంద్ర దర్యాప్తు సంస్థ అడుగుపెట్టలేదు. దీనిపై రేవంత్ ఆరోపణలు మొదలుపెట్టారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో చోటు చేసుకున్న అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ జరపకుండా అడ్డు తగులుతున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆరోపణలు చేసినప్పటికీ వాటి గులాబీ పార్టీ.. ఇటు కమలం పార్టీ నాయకులు ఖండించలేదు. ఈ పరిణామం ద్వారా ఆ రెండు పార్టీల మధ్య పరస్పర అవగాహన ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. మరోవైపు గులాబీ పార్టీ కూడా వ్యూహాత్మకంగా రేవంత్ రెడ్డి మీద ఆరోపణలు చేస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో రేవంత్ లాలూచీపడ్డారని.. తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. ఈ ఆరోపణలను అటు కాంగ్రెస్ పార్టీ.. ఇటు టిడిపి నాయకులు ఖండించకపోవడం గమనార్హం. ఇటు రెండు పార్టీలు.. అటు రెండు పార్టీలు పరస్పర అవగాహనతో పని చేస్తున్న నేపథ్యంలో కుమ్మక్కు అనే పదం తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ధ్వనిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## సైదాపురం కైవల్య నది బ్రిడ్జి సమీపంలో రోడ్డు ప్రమాదం
## కారు బస్సు డీ, తృటిలో తప్పిన ప్రాణాపాయం



తిరుపతిగూడూరు నుండి రాపూరు వెళ్తున్న ప్రైవేట్ ఆర్టీసీ బస్సును సైదాపురం నుండి గూడూరు వైపు వెళ్తున్న కారు కైవల్య బ్రిడ్జి దాటాక ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కారు డ్రైవర్ ఘటనా స్థలం నుంచి భయపడి పారిపోవడంతో కాసేపు రోడ్డుపైన వాహనాలు ఆగిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో కారులో నలుగురు వున్నారు.

# ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం

హైదరాబాద్, సెప్టెంబర్ 26, హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు త్వరలో శాశ్వత పరిష్కారం లభించనుంది. సికింద్రాబాద్ ప్యారడైజ్ కూడలి నుంచి శామీర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. రక్షణ శాఖ భూముల అప్పగింత ప్రక్రియ పూర్తవడంతో టెండర్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ కారిడార్లు పూర్తయితే ఉత్తర జిల్లాల నుంచి వచ్చేవారికి నగరంలో ప్రయాణం సులభమవుతుంది. హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్. త్వరలోనే ట్రాఫిక్ కష్టాలు తొలిగిపోనున్నాయి. సికింద్రాబాద్ ప్యారడైజ్ కూడలి నుంచి శామీర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వరకు నిర్మించనున్న రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ఈ ప్రాజెక్టులకు అత్యంత కీలకమైన రక్షణ శాఖ భూముల అప్పగింత ప్రక్రియ కొలిక్కి రావడంతో ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ఈ నెలాఖరు లేదా అక్టోబర్ మొదటి వారంలో టెండర్ల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రక్షణ శాఖకు బదులుగా జవహర్‌నగర్‌లో 300 ఎకరాల భూమిని హెచ్‌ఎండీఏ అప్పగించడంతో ఈ ప్రాజెక్టులకు 'లైన్ క్లియర్' అయింది. ప్రస్తుతం ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట్ వరకు ప్రయాణించడం నగరవాసులకు ఒక పెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా ప్యారడైజ్, సికింద్రాబాద్, బేగంపేట ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రయాణికుల విలువైన సమయాన్ని వృథా చేయడమే కాకుండా, కాలుష్యానికి కూడా కారణమవుతోంది. ఈ కారిడార్లు పూర్తయితే హైదరాబాద్ ఉత్తర భాగంలో ఉండే ప్రజలు ముఖ్యంగా మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల నుంచి వచ్చేవారికి నగరంలో ప్రయాణించడం సులభతరం అవుతుంది. ఈ ప్రాజెక్టును రెండు భాగాలుగా విభజించి నిర్మిస్తున్నారు.

ఎలివేటెడ్ కారిడార్-1: ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు ఇంటర్‌ఛేంజ్

దూరం: 18.10 కిలోమీటర్లు.

ప్రాజెక్టు వ్యయం: రూ. 3,619 కోట్లు (భూ పరిహారంతో కలిపి).

అవసరమైన భూమి: 197 ఎకరాలు. ఇందులో 113.48 ఎకరాలు రక్షణ శాఖకు చెందినవి.

ఎలివేటెడ్ కారిడార్-2: ప్యారడైజ్ నుంచి డెయిరీఫాం వరకు

దూరం: 5.4 కిలోమీటర్లు.

ప్రాజెక్టు వ్యయం రూ. 1,550 కోట్లు కాగా.. ఈ కారిడార్ పనులకు ఇప్పటికే హెచ్‌ఎండీఏ టెండర్లను ఖరారు చేసింది.

ఈ రెండు కారిడార్ల నిర్మాణం పూర్తయితే హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుంది. ప్రయాణికులు ఎలాంటి అవాంతరాలు లేకుండా వేగంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. ఇది నగర మౌలిక వసతుల అభివృద్ధిలో ఒక కీలక అడుగుగా నిలవనుంది.

# బస్టాండ్, రైల్వేస్టేషన్లలలో రద్దీ

హైదరాబాద్, సెప్టెంబర్ 26, తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండుగ దసరా. ప్రతి ఏడాది దసరా పండుగ ఎప్పుడు వస్తుందా? అని ఎదురుచూస్తూ ఉంటారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలు దసరా పండుగ వస్తుందంటే ఉత్సాహంగా ఉంటారు. ఎందుకంటే దసరా పండుగకు ముందు బతుకమ్మ వేడుకలు ఉంటాయి. దాదాపు పది రోజులపాటు ఈ వేడుకలను నిర్వహించుకుంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ ఉత్సవాలు.. సద్దుల బతుకమ్మ వరకు కొనసాగుతాయి. తిరిగి ఎప్పుడు తెరుస్తారంటే?పండుగల సీజన్ ప్రారంభం అయింది. ఇప్పటినుంచి సంక్రాంతి వరకు వరుసగా పండుగలు వస్తుంటాయి. వీటిలో ప్రధానంగా దసరా, దీపావళి, సంక్రాంతి గురించి చెప్పుకుంటారు. అయితే గ్రామాల నుంచి పట్టణాలకు, నగరాలకు వలస వెళ్లినవారు.. ఈ పండుగల సందర్భంగా తిరిగి తమ గ్రామాల్లోకి వెళ్లి సందడి చేస్తారు. కొన్ని రోజులపాటు ఊరు వాతావరణంలో ఉండాలని కోరుకుంటారు. అక్టోబర్ 2న దసరా పండుగ సందర్భంగా ఇప్పటికే పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు ఇళ్ల బాట పట్టారు. హాస్టల్లో ఉన్న పిల్లలను తీసుకెళ్లడానికి తల్లిదండ్రులు రావడంతో పాఠశాలల్లో రద్దీగా మారింది. మరోవైపు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లో విపరీతమైన ప్రయాణికులు కనిపిస్తున్నారు.

పది రోజులపాటు తమ గ్రామాల్లో సందడి చేయాలని కొందరు వెళ్తుంటే.. మహిళలు తమ పుట్టింటికి వెళ్లడానికి ప్రయాణాలు ప్రారంభించారు. ఇలా పది రోజులపాటు బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు రద్దీగా ఉండే అవకాశం ఉంది. అయితే అత్యవసర ప్రయాణాలు ఉండేవారు ప్రీ ప్లాన్ గా వెళ్లాల్సిన అవసరం ఉందని కొందరు చెబుతున్నారు. ఎందుకంటే ప్రయాణికుల రద్దీతో బస్సులు, రైల్వేలో వెళ్లడానికి ఇబ్బందులు అయ్యే అవకాశం ఉంటుంది.

మరోవైపు రిజర్వేషన్ చేసుకోవడం ద్వారా సౌకర్యంగా ప్రయాణాలు చేయవచ్చు. ఆంధ్రప్రదేశ్ కు వెళ్లే బస్సులు కూడా రద్దీ కనిపిస్తున్నాయి. ఈ రాష్ట్రంల నుంచి హైదరాబాద్ కు రాకపోకలు సాగించేవారు ఎక్కువగా ఉంటారు. దీంతో హైదరాబాద్ లోని పలు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో రద్దీగా కనిపిస్తున్నాయి. ఇంకా దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 22న పాఠశాలలు మూసివేశారు. తిరిగి అక్టోబర్ 4వ తేదీన పాఠశాలలు తెరవనున్నారు. ఆ తర్వాత సంక్రాంతికి కూడా పది రోజులు సెలవులు ఉండే అవకాశం ఉంటుంది. ఇది ఇలా ఉండగా దేవీ నవరాత్రులు కూడా ప్రారంభమయ్యాయి. పది రోజులు అమ్మవారి మండపాల వద్ద కోలాటాలు ఉంటాయి.


దీంతో విద్యార్థులు, మహిళలు అమ్మవారి మండపాల వద్ద సందడి చేయనున్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారి సేవలో ఉంటూ ఉపవాసాలు చేయనున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

విదేశాల్లో ఉండేవారు సైతం దసరా పండుగ సందర్భంగా తమ ఇళ్లల్లోకి రావడానికి ఆసక్తి చూపుతారు. దీంతో పట్టణాలు, నగరాలు ఖాళీగా కనిపించే అవకాశం ఉంది. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది.

# భారత స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్న నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### -ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవి వదులుకున్న మొదటి వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

### -నేడు ఆయన జయంతి




భారత స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్న నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ... అదేవిధంగా దేశ స్వాతంత్రానంతరం, నిరంకుశ నిజం పాలన ముగిసిన తర్వాత తెలంగాణ జెండాను ఎత్తిన తొలి తరం నేతల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరు. ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం పదవులను గడ్డిపోచలా భావించారు. తొలి దశ ఉద్యమంలో హింసాకాండను నిరసించి, కాంగ్రెస్ ప్లీనరీలో నిలదీశారు. కాసు కేబినెట్ నుంచి తప్పుకుని ప్రత్యేక తెలంగాణకోసం మంత్రి పదవి వదులుకున్న మొదటి వ్యక్తిగా నిలిచారు. ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నాలను ఎదుర్కొని, తన నివాసం 'జలదృశ్యం'లోనే ఎమ్మెల్యేలను కూడగట్టారు. ఈ జల దృశ్యమే మలి దశ పోరుకి వేదికయ్యింది..1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థులు రోజూ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేపట్టింద్రు. వారిపై పోలీసులు, మలబార్ నుంచి వచ్చిన మిలటరీ, గూర్ఖా రైఫిల్స్ సైన్యం జరిపిన కాల్పుల్లో అభం శుభం ఎరుగని పిల్లలు, విద్యార్థులు అమరులయ్యింద్రు. ప్రతి పాఠశాల, కళాశాల ఓపెన్ ఎయిర్ జైలుగా మారింది. విద్యార్థులపై పోలీసుల కాల్పులకు నిరసనగా కొండా లక్ష్మణ్ బాపూజీ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో గొంతు విప్పారు. కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో ఉన్న ఆయన.. పదవికి రాజీనామా చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవి వదులుకున్న మొదటి వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. 1969లో ఏర్పడ్డ తెలంగాణ ప్రజా సమితి యాక్షన్ కమిటీకి బాపూజీ శాశ్వత ఆహ్వానితుడు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బాపూజీ అధ్యక్షతన తెలంగాణ ప్రజా సమితి అనే రాజకీయ పార్టీగా మారింది. లోక్సభ ఎన్నికల్లో పోటీ కూడా చేసింది. నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ అదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడు. స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత కూడా శాసనసభ్యుడిగా నుంచి ఎన్నికై 1971 వరకు శాసనసభ్యునిగా కొనసాగినాడు. నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త. 1969, 2009-12 తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్నాడు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడు. సెప్టెంబర్ 21, 2012 నాడు 97 సంవత్సరాల వయస్సులో హైదరాబాదులో మరణించాడు

# కుత్బుల్లాపూర్‌లో అడ్డగోలు రిజిస్ట్రేషన్లు

రంగారెడ్డి, సెప్టెంబర్ 26, ఏడాదిన్నర కాలంగా కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇంటి పన్ను రసీదుల ఆధారంగా జరిగే రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి, డి.పోచంపల్లి, బహదూర్‌పల్లిలోని కొన్ని ప్రాంతాలు మినహా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలోని భూములు, ఇండ్ల స్థలాలు, ప్లాట్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని జరుగుతున్నాయి. హౌస్ టాక్స్‌లపై రిజిస్ట్రేషన్లు గందరగోళంగా మారడంతో ఏడాదిన్నర కాలంగా ఇక్కడ ఇంటి పన్ను పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. గత ఏడాది కిందట ఇక్కడ సబ్ రిజిస్టర్‌గా పని చేసిన జ్యోతి ఓ తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారన్న నెపంతో ఆమెను విధుల్లోంచి తప్పించిన ప్రభుత్వం..ఆమెను జైలుకు కూడా పంపింది. తాజాగా అశోక్ కుమార్ అనే రిజిస్ట్రేషన్ అధికారి బాచుపల్లిలోని నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేశారని, అది గిఫ్ట్ డీడ్‌గా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఆయనను సర్కారు సస్పెండ్ చేసింది. అయితే అశోక్‌కుమార్ ఉన్న సమయంలో ఇంటి పన్ను రసీదుల ఆధారంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కూడా సాగలేదు. ఆయన వెళ్లపోగానే ఇటీవల కాలంలో ఇంటి పన్ను రసీదుతో రిజిస్ట్రేషన్లు చకచకా జరిగిపోతున్నాయి. 60 గజాల లోపు వాటిని చేయొచ్చన్న ముసుగులో 100 గజాల దాటిన వాటిని సైతం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా కొందరు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రస్తుతం ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్‌లు(జాయింట్ రిజిస్ట్రార్ 1,2,3) పని చేస్తున్నారు. ఇక్కడ ప్రతినిత్యం సరాసరి 150 వరకు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. అధికారులు డాక్యుమెంట్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అవి క్లియర్ టైటిలేనా, ప్రభుత్వ భూములా..? నిషేధిత భూముల జాబితాలో ఉన్నాయా..? వాటిపై ఏవైనా వివాదాలు అభ్యంతరాలు ఉన్నాయా?..వంటి వాటిని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ పట్టించుకోకుండా ఇక్కడి అధికారులు కేవలం ఇంటి పన్ను రసీదులపైనే రిజిస్ట్రేషన్లు చేయడం చూస్తుంటే అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు లక్షల రూపాయలు వసూలు చేస్తూ క్షణాల్లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్న ప్రచారం జరుగుతున్నది. ఇందుకు తాజాగా చోటు చేసుకున్న ఓ రిజిస్ట్రేషన్ ఊతమిస్తోంది. బాచుపల్లి మండలం, రాజీవ్‌గాంధీనగర్‌లోని ఓ 110 గజాల స్థలంలో ఉన్న ఇంటికి సంబంధించి ఇంటి పన్ను పత్రాల ఆధారంగా ఈ నెల 8న ఓ మహిళ పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. కరెక్టుగా మరో మూడు నిమిషాల వ్యవధిలోనే అదే రిజిస్ట్రేషన్ పత్రాలను గిఫ్ట్ డీడ్‌గా రిజిస్ట్రేషన్ చేశారు. ఈ వ్యవహారంలో పెద్దమొత్తంలో చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. లక్షల్లో డబ్బులు తీసుకొని క్షణాల వ్యవధిలో రిజిస్ట్రేషన్ చేశారని పేర్కొంటున్నారు. కేవలం ఒకే ఇంటికి సంబంధించిన రిజిస్ట్రేషన్, గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్లు మూడు నిమిషాల వ్యవధిలో పూర్తవడం గమనార్హం. నిత్యం రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిరిగే సామాన్య జనం? మరికొందరు మాత్రం అధికారులు అడిగినంత ఇస్తే ఇలాంటి అద్భుతాలు జరుగుతూనే ఉంటాయన్న చర్చ లేకపోలేదు. ఈ నేపథ్యంలోనే ఒక్కరోజులోనే రూ. లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నట్లు వినికిడి. ఇటీవల ఇటువంటి డాక్యుమెంట్లు కుప్పలు తెప్పలుగా రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారి నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసి అధికారులకు అందించే విషయంలో కార్యాలయంలో పని చేసే ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఉద్యోగుల్లోనే చర్చ జరుగుతున్నది. తను స్వయంగా ?క్లైంట్లతో మాట్లాడకపోయినా డాక్యుమెంట్ రైటర్ల ద్వారా దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ అక్రమ దందాపై ఉన్నతాధికారులు దృష్టి సారించి విచారణ జరిపితే కుప్పలు తెప్పలుగా ఇటువంటి రిజిస్ట్రేషన్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇదే విషయంపై కుత్బుల్లాపూర్ జాయింట్ రిజిస్టార్-1 మధుబాలీలీబును వివరణ కోరగా, మొదట్లో అలాంటిదేమి లేదని, ఒకవేళ ఇంటి నంబరు పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తే 60 గజాల లోపు ఉంటేనే చేస్తామన్నారు. మరీ 110 గజాల ఇంటిని, అది కేవలం మూడు నిమిషాల వ్యవధిలోనే రెండు రిజిస్ట్రేషన్లు ఎలా చేశారని ప్రశ్నిస్తే తర్వాత మాట్లాడుదామంటూ మాట దాటవేయడం గమనార్హం

# భారత పునరుజ్జీవన పితామహుడు రాజా రామ్మోహన్ రాయ్

## -నేడు ఆయన వర్ధంతి


Raja Ram Mohan Roy

భారత పునరుజ్జీవన పితామహుడు రాజా రామ్మోహన్ రాయ్ ...ఈయనొక సుప్రసిద్ధ భారతీయ సంఘ సంస్కర్త, రాయ్ రాధానగర్, బెంగాల్ లో మే 22, 1772 లో జన్మించాడు. కుటుంబంలో మతపరమైన వైవిధ్యం ఉంది. తండ్రి రమాకాంత్ ఒక వైష్ణవుడు కాగా, తల్లి తరిణి శాక్తమతానికు చెందింది. రామ్మోహన్ బెంగాలీ, పర్షియన్, అరబిక్, సంస్కృత భాషలను పదిహేనో యేడు వరకు అభ్యసించాడు. 1828లో బ్రహ్మ సమాజంను స్థాపించారు. ఆ కాలంలో బ్రహ్మణేతరులతో కలిసి భోజనం చేశారు. ఉపనిషత్తుల్లోని నిరాకార తత్వాన్ని అంగీకరించి, మనవ సమాజంలో ఐక్యతను ఆకాంక్షించారు. అస్పృశ్యత, కులజాడ్యంపై చైతన్యం కలిగించారు. బ్రిటీష్ ప్రభుత్వం ద్వారా సతీసహగమనాన్ని నిషేధించారు. బ్రహ్మ సమాజ స్థాపకుడైన రాజా రామ్మోహన్ రాయ్ 1772లో బెంగాల్‌లోని బర్ద్వాన్ జిల్లా రాధానగర్‌లో జన్మించారు. 1815లో ఆత్మీయసభ అనే సంస్థను స్థాపించారు. భగవంతుడు ఒక్కడే అన్న సిద్ధాంతాన్ని ప్రచారం చేయడమే దీని ఉద్దేశం. హిందూ మతంలోని అనేక దురాచారాలను రూపుమాపడానికి, సంస్కరించడానికి 1828లో రామ్మోహన్ రాయ్ బ్రహ్మ సమాజాన్ని స్థాపించారు. భారతీయ సామాజిక, మత సంస్కరణోద్యమానికి ఇది వెన్నుదన్నుగా నిలిచింది. ఆధునిక విద్యావ్యాప్తి, స్త్రీ జనోద్ధరణ కోసం విశేషంగా కృషి చేశారు. బహు భార్యత్వం, సతీసహగమనం లాంటి దురాచారాలను ఖండించారు. ఆయన కృషి ఫలితంగానే అప్పటి గవర్నర్ జనరల్ విలియం బెంటింక్ 1829లో రెగ్యులేషన్ ద్వారా సతీ సహగమనం చట్టవిరుద్ధమని ప్రకటించాడు. బాల్య వివాహాలు, కులవ్యవస్థలోని లోపాలపై పోరాడారు. అంటరానితనాన్ని అప్రజాస్వామ్యం, అమానుషమని పేర్కొన్నారు. వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారు. స్త్రీ, పురుషులకు సమాన హక్కులుండాలని ఆయన గట్టిగా కోరారు. దేవుడికి, ప్రజలకు మధ్యవర్తులుగా ప్రత్యేక సౌకర్యాలు పొందుతున్న పురోహితుల తరగతిని రాజా రామ్మోహన్ రాయ్ నిరసించారు. రంగు, జాతి, కులాలకు అతీతంగా మానవులందర్నీ ఏకం చేయడానికి ఆయన కృషి చేశారు. కానీ బ్రిటిష్ పాలన పట్ల మాత్రం కొంత సానుకూల వైఖరితో ఉండేవారు. బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన సాంఘిక సంస్కరణలు, ఆధునిక విద్యా సంస్థల ఏర్పాటును ప్రశంసించారు. అయితే బ్రిటిష్ ప్రభుత్వం పత్రికల స్వాతంత్ర్యంపై పరిమితులు విధించడాన్ని, భారతీయులను ఉన్నత పదవులకు దూరంగా ఉంచడాన్ని వ్యతిరేకించారు. కలకత్తాలో హిందూ కళాశాల స్థాపనకు ప్రయత్నించారు. రామ్మోహన్ రాయ్‌కు 'రాజా' అనే బిరుదును ఇచ్చిన మొగల్ చక్రవర్తి రెండో అక్బర్ కోరిక మేరకు రాయ్ 1830లో ఇంగ్లండ్ రాజైన నాలుగో విలియం ఆస్థానానికి వెళ్లాడు. బ్రిటిష్‌వారు ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రామ్మోహన్ రాయ్ ద్వారా మొగలు చక్రవర్తి కోరాడు. అక్కడ మూడు సంవత్సరాలు గడిపిన రాయ్ 1833, సెప్టెంబరు 27న బ్రిస్టల్ నగరంలో మృతి చెందారు. ఇతనికి రాజా (మొగలు చక్రవర్తి 2వ అక్బర్ ఇచ్చాడు), ఆధునిక భారత దేశ పితామహుడు, పయనీర్ ఆఫ్ ఇండియన్ జర్నలిజం, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనమునకు పితామహుడు, ఆధినిక భారత నిర్మాత అనే బిరుదులు ఉన్నాయి.

## నున్న వాహన ఫిట్నెస్ టెస్టింగ్ సెంటర్ లో గందరగోళం

## గగ్గోలు పెడుతున్ వాహనదారులు

విజయవాడఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం నున్నలోని వాహన ఫిట్నెస్ టెస్టింగ్ సెంటర్ వద్ద ప్రైవేటు సంస్థ వాహనదారులు జేబులు కొల్లగొడుతుందని ఆరోపణ. ప్రయివేటు విధానంతో మోటారు వాహనదారులకు తిప్పలు తప్పడంలేదు. బ్రేక్ చెక్ అప చేయించేందుకు వెళ్లిన వాహనదారుల జేబులు ప్రయివేటు యాజమాన్యం ఖాళీ చేస్తుందని ఆరోపించారు. ఛలానా రేటుకి డబుల్ వసూళ్లు చేస్తున్నారు.

వాహనదారులు మాట్లాడుతూ ఆటో బ్రేక్ కి ఆన్ లైన్ లో వెయ్యి రూపాయలు ఉంటే రెండు వేలు కట్టించుకుంటున్నారు.. నున్న వద్ద అడవిలో ఫిట్నెస్ సెంటర్ ఏర్పాటు చేశారు. జగ్గయ్యపేట నుండి 120 కిలోమీటర్లు శ్రమపడి వస్తే గంటల కొద్దీ ఆలస్యం అవుతుంది. ఇక్కడ డ్రైవర్లు కూర్చునేందుకు సదుపాయాలు కూడా లేవు. సర్వర్లు పనిచేయకపోవడమే ఆలస్యానికి కారణంగా యాజమాన్యం చెబుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో జగ్గయ్యపేటలోనే ఫిట్నెస్ సెంటర్ ఏర్పాటు చేశారు. తక్కువ డబ్బుతో పాటు సమయం ఆదా అయ్యేది. కొత్త ప్రభుత్వం రాగానే ప్రయివేటు పరం చేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రభుత్వం వెంటనే ప్రయివేటు విధానాన్ని నిలిపివేసి పాత విధానాన్ని అమలు చేయాలి. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఫిట్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు.

## డిహెచ్ డైరెక్టర్ డా. రవీంద్ర నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ ఎస్సి,ఎస్టి ప్రభుత్వ వైద్యుల సంఘం డిమాండ్



హైదరాబాద్ సెప్టెంబర్ 26 ప్రజాబలం ప్రతినిధి:ఉదయ్ కాంత్ అనే లాయర్ గత 4 రోజుల క్రితం ఒక ఛానెల్ లో డిహెచ్ డైరెక్టర్ డా. రవీంద్ర నాయక్ గారిని దుర్భశలాడుతూ అవమాన పరుస్తూ మాట్లాడడాన్ని తెలంగాణ ఎస్సి,ఎస్టి ప్రభుత్వ వైద్యుల సంఘం తీవ్రంగా ఖండించింది. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించటం మీడియా సమావేశం లో అధ్యక్షులు ప్రొఫెసర్ బాబురావు లైసెనింగ్ ఆఫీసర్ డా. అన్న ప్రసన్న ఉపాధ్యక్షులు డా. వెంకటేశ్వర్లు కోశాధికారి డా చీమ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డా. బాబురావు మాట్లాడుతూ దళిత డాక్టర్ అనే చులకన భావనతో అతను మాట్లాడటం ఎస్సి,ఎస్టి ల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందిన్ని అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. డిహెచ్ డైరెక్టర్ తప్పిదం లేకున్నా ఆ విధంగా దూషించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.డా. అన్న ప్రసన్న మాట్లాడుతూ ఉదయ్ కాంత్ మహిళలను అవమాన పరిచే విధంగా మాట్లాడాడని వెంటనే మహిళ లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.డా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అతని పై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.డా చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంకొక సారి ఈ విధంగా ఎవరు మాట్లాడినా తగిన బుద్ధి చెప్పుతామని హెచ్చరించారు.

## వేములవాడలో కన్నుల పండుగల దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు....

### రెండవ రోజు కుష్మాండ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

హరిహర క్షేత్రంగా పేరొందిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో ఐదవ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు కూష్మాండ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చవితి తిథి రెండు రోజులు ఉండడంతో ఈరోజు సైతం అమ్మవారికి కూష్మాండ అలంకారం చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి అధర్వశీర్ష పఠనంతో అభిషేకం, శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి మహాభ్యగనం, చతుషష్టి ఉపచార పూజలు జరిగాయి. అలాగే గాయత్రీ జపాలు, హోమం, పరివార దేవాతార్చనలు, పారాయణాలు, దేవీ భాగవత పురాణ ప్రవచనాలు జరిగాయి. నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు స్వామివారిని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు.

## సాయం కోసం వచ్చిన మహిళపై కానిస్టేబుల్ అఘాయిత్యం

### కీచక కానిస్టేబుల్, హోం గార్డు నుంచి రక్షణ కల్పించాలని, న్యాయం చేయాలని మీడియా ముందుకు వచ్చిన బాధితురాలు

చిత్తూరు సాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లెక్కితే తనను లైంగిక వేధింపులు చేస్తున్నారని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంది. పలమనేరు గంటావూరు చెందిన బాధితురాలు తనను కానిస్టేబుల్ ఉమా శంకర్, హోం గార్డ్ కిరణ్ కుమార్ లు లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని మీడియా ముందుకు వచ్చింది. కానిస్టేబుల్ ఉమాశంకర్ తనకు మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేశాడని ఆరోపించింది. ఈ విషయం బయటకు చెబితే నా పిల్లలు ముగ్గురును చంపేస్తాను అంటూ బెదిరించాడని కన్నీరు పెట్టుకుంది. తనపై వేధింపులకు పాల్పడ్డ వారిపై ఎస్పీ చర్యలు తీసుకోవాలని కోరింది. ాా

## గ్రానైట్ వాణిజ్యంతో ఖజానాకు గండి

### వాణిజ్య శాఖ అధికారుల సహకారంతోనే ప్రజాధనం దుర్వినియోగం




జడ్చర్ల, సెప్టెంబర్ 26 )గ్రానైట్ వాణిజ్యంతో ఖజానాకు గండి వాణిజ్య పన్నుల శాఖలో సిబ్బంది చేతివాటం ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుంది పక్క ఉన్న రాష్ట్రాల నుంచి గ్రానైట్ జడ్చర్ల కు వస్తుంటాయి ఎలాంటి

వేబిల్లులు ,జీఎస్టీ లేకుండా వస్తున్నాయి అది పనులు తీసుకొని గ్రానైట్ అమ్మే వ్యాపారస్తులు కోట్లలో సంపాదిస్తున్నారు రాజస్థాన్ నుంచి వచ్చి కోటలో డబ్బులు సంపాదించి ఇష్టానుసారంగా మాకు అధికారులు తెలుసు రాజకీయ నాయకులుత తెలుసు అని కొందరిని బెదిరిస్తున్నట్లు సమాచారం పైరవీకారులకు నెంబర్ వన్ గా మారింది వే బిల్లులు లేకుండా వే బిల్లులు లేకుండా లారీలలో గ్రానైట్ వస్తుంటాయి పోతుంటాయి వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు వాణిజ్య పన్నుల శాఖలో కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు చేతివాటం ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుంది జాతీయ రహదారి 44 కు జడ్చర్ల ఉండడం పోరుగు రాష్ట్రాల నుంచి గ్రానైట్ రావడం జరుగుతుంది అందుకు వ్యాపారం జోరుగా నడుస్తుంది జడ్చర్ల

గ్రానైట్ బండల వ్యాపారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన జిఎస్టి పన్నులను ఎగ్గొట్టి కోట్లకు పడగలెత్తుతున్నారు, అందుకు వాణిజ్య శాఖ అధికారుల అండదండలతోనే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది . పట్టణంలోని మహబూబ్ నగర్ వెళ్లే రోడ్డులో గల ఓ వివాదాస్పద స్థలంలో ఏర్పాటుచేసిన గ్రానైట్ షాపు నిర్వాహకులు వాణిజ్య పన్నుల శాఖకు సరైన లెక్కలు చూపకుండానే వ్యాపారం సాగిస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి ప్రతీ విక్రయానికి జిఎస్టి పన్ను విధించడం తప్పనిసరి. కానీ వ్యాపారులు కస్టమర్ల నుండి జిఎస్టి పేరుతో అదనంగా డబ్బు వసూలు చేస్తూ, ప్రభుత్వ ఖజానాకు మాత్రం చెల్లించకుండా మోసపూరితంగా దాచేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ప్రజలు రెండింతల నష్టాన్ని చవిచూస్తున్నారు. ఒకవైపు కస్టమర్ల జేబులు ఖాళీ అవుతుండగా, మరోవైపు ప్రభుత్వ ఆదాయం కోతకు గురవుతోంది. పరిశ్రమల అభివృద్ధికి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రధాన వనరుగా నిలిచే జిఎస్టి పన్నులు ఇలాగే ఎగ్గొట్టబడుతున్నాయి. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కొంతమంది వ్యాపారులు అధికారులతో కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక ప్రజలు, సామాజిక సంఘాలు దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే ప్రత్యేక తనిఖీలు జరిపి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, కోట్ల రూపాయల జిఎస్టి చెల్లించకుండానే సొమ్ము చేసుకుంటున్నారని, జిఎస్టి మోసంపై తక్షణమే దర్యాప్తు జరిపి నేరస్తులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## నా కొడుకుది హత్యే..

## తల్లిదండ్రుల ఆందోళన

సికింద్రాబాద్ తమ కొడుకు మృతిని అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకున్న పేట్ బషీర్ బాద్ పోలీసులు ఇప్పటి వరకు ఏమి తేల్చలేదని తల్లి దండ్రులు ఓల్డ్ బోయిన్ పల్లి, హస్మాత్ పేట్ చౌరస్తలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తమ కొడుకుతో పాటు తమ కొడుకును బయటకు తీసుకు వెళ్లిన వ్యక్తుల ఫోటోలతో నిరసన చేశారు. ఈ సందర్భంగా మృతుడి తల్లిదండ్రులు మాట్లాడుతూ 17ఏళ్ల తమ కొడుకు మొహమ్మద్ షాహిద్ కూరగాయల వ్యాపారం చేస్తూ రెక్కాడితే గానీ డొక్కాడని తమ కుటుంబానికి అండగా ఉన్నాడని తెలిపారు. నెల రోజుల క్రితం ఇంట్లో నిద్రిస్తున్న తమ కొడుకును అర్ధరాత్రి సమయంలో అబ్దుల్ రఫీ, యూసుఫ్ అమీర్ అనే ఇద్దరు వ్యక్తులు బయటకు తీసుకు వెళ్లారని పేర్కొన్నారు. వారి వెంట వెళ్లిన తమ తనయుడు తిరిగి రాలేదని, ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వచ్చిందని, అన్ని విధాలుగా వెతికినా ప్రయోజనం లేక పోవడంతో అల్వాల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు వివరించారు. ఐతే నాలుగు రోజుల తరువాత పేట్ బషీర్ బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు తమ కొడుకు మృతదేహాన్ని గుర్తించారని చెప్పారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహాన్ని తమకు అప్పగించారని తెలిపారు. కానీ ఇప్పటి వరకు దర్యాప్తులో ఎటువంటి పురోగతి గతి లేదని వాపోయారు. ఎవరికి చెప్పుకోవాలో, ఏమి చేయాలో తెలియక అత్యంత పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న తమకు తగిన న్యాయం చేయాలని కన్నీటి పర్యంతమై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తమ కొడుకుది ముమ్మాటికీ హత్యేనని నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. వారి పరిస్థితి పట్ల స్థానికులు సైతం ఆవేదన వ్యక్తం చేశారు.

## వీళ్లు కనిపిస్తే పోలీసులకు చెప్పండి





ఖమ్మం ఈ ఫోటోలో కనిపిస్తున్న నిందుతులు నగరంలో తిరుగుతూ.. దొరికిన బంగారు బిస్కెట్ తక్కువ ధరకే ఇస్తామంటూ నమ్మబలికి నకిలీ బంగారంతో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. పథకం ప్రకారం ఓ అపరిచిత మహిళ ముందు వెళ్తూ ఆమె చేతిలోని ప్యాకెట్ జారవిడిచి ఆపై ఆమే ప్యాకెట్ తెరిచి బంగారు బిస్కెట్ దొరికిందని చెబుతుండగా మరో వ్యక్తి వచ్చి బంగారు బిస్కెట్ విలువ లక్షల్లో ఉంటుందని నమ్మిస్తారని, ఇదంతా నిజమేనని నమ్మిన ఓ మహిళ తన వద్ద ఉన్న రెండు తులాల బంగారు గొలుసు, రూ.10వేల నగదును అపరిచిత మహిళకు ఇవ్వడమే కాక మిగతా నగదు తెచ్చి ఇస్తానని చెప్పి మోస పోయిందని, ఇందుకు సంబంధించి బాధితురాలు చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఫోటోలోని నిందుతులు ఎక్కడైన కనిపిస్తే ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్ 8712659115, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### బతుకమ్మ కుంట ప్రారంభోత్సం ఆదివారం

### -- భారీ వర్షాల కారణంగా వాయిదా పడిన నేటి కార్యక్రమం.

హైదరాబాద్, సెప్టెంబర్ 26: నగరంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా నేడు జరగాల్సిన బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా పడింది. ఈ నెల 28వ తేదీన ఆదివారం సాయంత్రం ఈ కార్యక్రమం ఉంటుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొననున్న మహిళలు, ప్రజలు వర్షం వల్ల ఇబ్బందులు పడకూడదని నేటి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసిందని తెలిపారు. ఈనెల 28వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ కుంటను ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేస్తారని కమిషనర్ పేర్కొన్నారు.

## దంపతుల మృతదేహాలు లభ్యం

## కొమురం భీం ఆసిఫాబాద్

సిర్పూర్ టీ మండలం అచ్చలి గ్రామ సమీప అడవిలో భీమన్న గుడి ప్రాంతంలో రెండు మృతదేహాలు లభ్యం అయ్యాయి. గ్రామానికి చెందిన పశువుల కాపర్లు దూలం శేఖర్, దూలం సుశీల దంపతుల మృతదేహాలుగా గుర్తించారు., ఏదైనా అడవి జంతువు దాడి చేసిందా లేదా మరేదైన ప్రమాదం తో అయి ఉండొచ్చా అని పోలీసులు అనుమానిస్తున్నారు.

## గర్భిణులు సమయానుసారంగా పరీక్షలు నిర్వహించుకోవాలి



ఆదిలాబాద్ గర్భిణులు సమయానుసారంగా పరీక్షలు నిర్వహించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోని ప్రసవం చేయించుకోవాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శుక్రవారం ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని ఇంద్రవెల్లి మండలం మార్కగూడ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గర్భిణులు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకొని మందులు, పౌష్టిక ఆహారం సకాలంలో తీసుకోవాలని తెలిపారు. ప్రతి నెల పరీక్ష చేయించుకోవాలని, సమయానికి ఐరన్ మాత్రలు, ఐరన్ శుక్రోచ్ ఇంజక్షన్లు తీసుకోవాలని, రక్తహీనత సమస్య ఉన్నవారు ప్రతి నెల రక్త పరీక్ష చేయించుకుని హిమోగ్లోబిన్ స్థాయిని పరిశీలించుకోవాలని ఆమె సూచించారు. పోషకాలు లభించే ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య అధికారి డా. మనోహర్, ఉప వైద్యాధికారి డా. సాధన, వైద్యులు డా. వసంతరావు, డా. పూజిత, హెచ్. ఈ. ఓ. నాందేవ్, హెల్త్ సూపర్ వైజర్ పవర్ సురేష్, సిరీస్ కుమార్, స్టాఫ్ నర్సులు దివ్య, నిర్మల, ల్యాబ్ టెక్నీషియన్ అన్సారి, వైష్ణవి, జ్యోతిక, ఏఎన్ఎం వచ్చేలా, హెల్త్ అసిస్టెంట్ రమేష్, వినోద్, రజనీకాంత్, ఫార్మసిస్ట్ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.

### జిల్లా ప్రజలకు,పోలీస్ కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

### జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు.





**రాజన్న సిరిసిల్ల జిల్లా , సెప్టెంబర్ 26 (ప్రజాబలం ప్రతినిధి)**తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు,కోలాటాల మధ్య బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.ఈయొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ అని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని అన్నారు.ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని మరియు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు.ఈసందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు.మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు.అలాగే అందంగా,సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,ఏ. ఓ పద్మ,ఎస్.ఐ లు ,సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన చాకలి ఐలమ్మ

### పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కు మంత్రి వాకిటి శ్రీహరి ఘన నివాళి



**హైదరాబాద్ సెప్టెంబర్ 26 ప్రజాబలం ప్రతినిధి:**బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.గాంధీ భవన్లో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పులా మలవేసి నివాళులు అర్పించారు.చాకలి ఐలమ్మ వారసులతో కలిసి కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మినరల్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్,మెట్టు సాయి కుమార్, ఐలమ్మ వారసురాలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ వారసులం మేము అని గర్వంగా చెప్తానుబాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఇంత టెక్నాలజీ ఉన్న ధైర్యం చేయలేని పరిస్థితులు మనవి....అప్పట్లో ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకంఅన్ని వర్గాల ప్రజలు ఆమె బాటలో నడవాలి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడిందన్నారు. రాష్ట్రం ఈరోజు ఇలా ఉందంటే అది ఐలమ్మ స్ఫూర్తి ఐలమ్మ కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వారు కాదు అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు...ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో మంత్రిగా పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని ముందుకు వెళ్తా మన్నారు.

## ఆయుష్మాన్ యోజన పథకం పేద ప్రజలకు వరం

### చందన్వాడిలోని ఏకే భవన్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం



హైదరాబాద్ సెప్టెంబర్ 26గోషామహల్ నియోజకవర్గం చందన్వాడిలోని ఏకే భవన్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ ఆరోగ్య శిబిరానికి స్థానిక ఎంఎల్ఏ టి.రాజా సింగ్. బిజేపి సీనియర్ నాయకుడు, భారత ప్రభుత్వ ఐసిఏఆర్ డైరెక్టర్ డి.గోపాల్ జి ,డాక్టర్ శశికళ దిప్యుటి డిఎం అండ్ హెచ్ఓ తదితరులు పాల్గొన్నారు. సుమారు 500 మంది రోగులు ఈ ఆరోగ్య శిబిర కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే 42 వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి 8 విభాగాలు ఈ సేవలను అందించారు.డా. వి. రామ చందర్ కే. రాజేష్ టి. సంజయ్ బజరంగ్. ఈ ఆరోగ్య శిబిరంలో అనేక వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈసందర్భంగా డి.గోపాల్ జి మీడియాతో మాట్లాడుతూపిఎం ఆయుష్మాన్ యోజన పథకం పేద ప్రజలకు ఉపయోగకరంగా కేటాయించబడింది ఇది నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ నిబద్ధత అని ఆయన అన్నాం

## బతుకమ్మను, బతుకమ్మ పాటను అగౌరవ పరిచే బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయాలి

### ఫిషర్మెన్ కార్పొరేషన చైర్మన్ మెట్టు సాయి ఫైర్




**హైదరాబాద్ సెప్టెంబర్ 26 ప్రజాబలం ప్రతినిధి:**బతుకమ్మను, బతుకమ్మ పాటను అగౌరవ పరిచే బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయాలని ఫిషర్మెన్ కార్పొరేషన చైర్మన్ మెట్టు సాయి కుమార్ డిమాండ్ చేసారు.గాంధీ భవన్ లో మీడియా తో మాట్లాడుతూ రాజకీయ కోణంతో బతుకమ్మ పాటను, పండుగను అగౌరవ పరుస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ సంస్కృతిని,ఆడపడుచులని అవమానించారన్నారు.బేషరతుగా తెలంగాణ సమాజానికి,ఆడపడుచులకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.మీ ఇంటి ఆడపడుచులని గౌరవించని మీరు తెలంగాణ ఆడపడుచులని గౌరవిస్తామంటే ఎవరు నమ్మరని,బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుతుంటే కావాలని ఉద్దేశ పూర్వకంగా నే బతుకమ్మ పాటను అవమానిస్తున్నారు.ఇలాంటి దుర్మార్గులను తెలంగాణ సమాజం క్షమించదన్నారు

## పండిత్ దీన్ దయాల్ అంత్యోదయ తత్వం నేటికీ దేశానికి మార్గదర్శనం

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి



హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీభారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నిర్వహించిన మేధావుల సదస్సు కార్యక్రమం జిల్లా కన్వీనర్ జిల్లాల తిరుమల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా మాదవి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సాధారణ ప్రజల కోసం, సమాజంలో చివరి అంచున ఉన్నవారి కోసం ఆలోచించిన మహానుభావుడు,ఆయన అంత్యోదయ తత్వం 'చివరి వ్యక్తి అభ్యున్నతి' అనే ఆలోచన నేటికీ దేశానికి మార్గదర్శనం చేస్తోందని అన్నారు.కార్యక్రమంలో ముందుగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయకి ఘన నివాళులు అర్పించారు. తదుపరి, దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని ప్రముఖ మేధావులను సాదరంగా ఆహ్వానించి, వారి సందేశాలను పంచుకుని, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గాలి సంపత్ యాదవ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు తోట నరేష్ పటేల్, డొంకెన రవీందర్ గౌడ్, జిల్లా నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, బోడ శ్రీనివాస్, పుణ్య రాజు, జిల్లా నాయకురాలు హైమా రెడ్డి, సుజాత నాయక్, సాహితి, కీసర మండల అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్, జవహర్ నగర్ అధ్యక్షులు కమల్, జోగారావు, దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు బిళ్ళ కంటి ధర్మేందర్, అరుల్ కుమార్, పద్మావతి, ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు రొట్టం ప్రశాంతి, అరుణ, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు హరి కుమార్, చక్రపాణి, బాలయ్య, బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బిక్షపతి గౌడ్, కృష్ణ కిషోర్, నరసింహారెడ్డి, రంగారెడ్డి, రాయుడు, సీనియర్ సిటిజన్ పెద్దలు, రాకేష్, చిరంజీవి, కోటమరాజు, రామేశ్వర్ ప్రసాద్, శ్రీ జె.వి. రమణ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఫార్ములా- ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారు

### ముద్దాయిగా నిరూపించబడ్డారు..శిక్ష తప్పదు

### మూసి సుందరీకరణను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు

### టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 26 బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా- ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రయత్నిస్తే బిసి బిల్లు ఆమోదం పొందుతుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## సాఫ్ట్ ఐస్క్రీమ్ పార్లర్ ప్రారంభించిన తుమ్మల యుగంధర్





**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల చర్చి కాంపౌండ్ సెంటర్లో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరి హృదయకిరణ్ ఆధ్వర్యంలో సాఫ్ట్ ఐస్క్రీమ్ పార్లర్ ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయి కోదూరి బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో నేడే సద్దుల బతుకమ్మ.

## ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు సరిగ్గా లేవని మాజీ చైర్ పర్సన్ మండిపాటు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ. అందులో అత్యంత ప్రతిష్టాత్మకంగా వేములవాడ సద్దుల బతుకమ్మ నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలలో తొమ్మిది రోజులకు సద్దుల బతుకమ్మ నిర్వహిస్తుండగా, ప్రత్యేకంగా వేములవాడ పట్టణంలో మాత్రం ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ ఆడడం వేములవాడ పట్టణానికి ప్రత్యేకత. వేములవాడ పట్టణంలోని మూలవాగు బతుకమ్మ తెప్ప వద్ద ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఏర్పాట్లను వేములవాడ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, మరియు టిఆర్ఎస్ నాయకులు పరిశీలించి ఏర్పాట్లు తగిన విధంగా లేవని ఆమె పేర్కొన్నారు. మహిళలపై ప్రజా ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని ఆమె ఎద్దేవా చేశారు.

కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో బతుకమ్మ పండుగకు పెద్దపీట వేశారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

గత వేములవాడ మున్సిపల్ పాలకవర్గంలో ప్రత్యేకమైన ఏర్పాటు చేసి దాదాపుగా ప్రతి వార్డులో 50కి పైగా విద్యుత్ దీపాలన ఏర్పాటు చేసి మహిళలందరూ ఆడుకునేందుకు ప్రత్యేకమైన బతుకమ్మ స్థలాలను కూడా ఏర్పాటు చేసి ఎంతో ప్రతిష్టాత్మకంగా పనులు చేశామని, దాదాపుగా బతుకమ్మ పండుగకు 30 లక్షల రూపాయలకు పైగా నిధులు సమకూర్చి ఆనాడు మహిళలకు అన్ని విధాల ఏర్పాట్లు చేస్తే, ప్రస్తుతమున్న ప్రజా ప్రభుత్వం బతుకమ్మపై చిన్నచూపు చూసి, తెలంగాణ ఆడబిడ్డలకు ఇలా చేయడం ఏంటని ఆమె ప్రశ్నించింది.

కెసిఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగలకు పేద, మధ్యతరగతి మహిళలకు చీరలను అందించారని, ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో బతుకమ్మ చీరలకు ఇందిరమ్మ చీరలు అని పేరు పెట్టి, చివరకు బతుకమ్మ చీరల పంపిణీలో కూడా జాప్యం చేసి, పేద, మధ్యతరగతి మహిళలపై చిన్నచూపు చూడడం ఇదేనా ఇందిరమ్మ ప్రభుత్వమని ఆమె నిలదీశారు.

అనంతరం బతుకమ్మ తెప్ప వద్ద ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పనులను పరిశీలించి మహిళలకు ప్రధానమైన బతుకమ్మ పండుగకు ఏర్పాటల్లో ఎలాంటి లోపం జరగకుండా చూడాలని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాధవి స్థానిక అధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, నాయకులు నీలం శేఖర్, కొండ కనకయ్య, ముద్రకోల వెంకన్న, వెంగళ శ్రీకాంత్ గౌడ్, నీరటి మల్లేశం, గుడిసె సదానందం, వాసాల శ్రీనివాస్, అంజాద్ పాషా, పైడా శ్రీనివాస్, చేపూరి రవి, సందీప్, ప్రేమ్ చారి, ఉమర్, దేవరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పైనుండి పొంగి పొర్లు తున్న మంజీరా నది

## కొన్యాల పన్యాల బ్రిడ్జి పైనుండి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అల్పపీడన ప్రభావంతో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో, సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు, వచ్చి చేరుతోందని, దీంతో సింగూరు ప్రాజెక్టు వద్ద పది గేట్లను ఎత్తి, 90 వేల క్యూసెక్కుల, నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు, దీంతో దిగువన ఉన్న మంజీరా వాగు ఉధృతంగా ప్రవహిస్తూ మంజీరా నీరు ఉరకలు వేస్తుంది, నీటి ఉధృతతో అందోల్ మండలం అల్మాయపేట, వద్ద ఉన్న మంజీరా నది వాగు పై నిర్మించిన బ్రిడ్జి పై నుండి నీరు ఉధృతంగా ప్రవహిస్తు బ్రిడ్జిని పూర్తిగా ముంచెత్తింది , ఈ సందర్భంగా జోగిపేట పోలీసులు అలర్ట్ అయ్యారు, ఎస్సై,పాండు, తన సిబ్బందితో కలిసి, ఘటన



స్థలానికి చేరుకొని, అల్మాయపేట,వద్ద శివారులోఉన్న,కొన్యాల- పన్యాల, బ్రిడ్జిని సందర్శించి పరిశీలించారు, బ్రిడ్జి పూర్తిగా మునిగిపోయి నీరు ప్రవహిస్తూ ఉండటంతో, బ్రిడ్జి పై నుండి ప్రజల రాకపోకలను జోగిపేట పోలీసులు నిలిపివేశారు, బ్రిడ్జికి అడ్డుగా ముళ్లపొదలను వేసి పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ, పర్యవేక్షిస్తున్నారు, దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి, అంతేకాకుండా మంజీర నది నీటి ప్రవాహం కారణంగా, నదీ పరివాహక ప్రాంతాల పంటలను, నీరు ముంచెత్తింది, ఈ నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు....

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి పూలమాల

## సమర్పించిన స్పీకర్,గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 26( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:**తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ గారి చిత్రపటం కి పులమాల వేసి నివాళులు అర్పించిన వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు తెలంగాణ చైతన్యానికి ప్రతీక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మకు ఘనంగా పూలమాల సమర్పించినట్టు తెలిపారు

# వికారాబాద్ జిల్లా ప్రజలు అప్రమత్తంగాఉండాలి

## మాజీ గ్రంథాలయ చైర్మన్ సన్నగారి కొండల్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 26 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: వికారాబాద్ జిల్లాప్రజలు అప్రమత్తంగా ఉండాలివికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనగారికొండ రెడ్డి తెలిపారు కాలువలు వాగులు ఏరులై పారుతున్నాయి అత్యవసరం తప్ప వేరే గ్రామాలకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు బిర్జి ల పై నుంచి వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు టు వీలర్ ఫోర్ వీలర్ సిక్స్ వీలర్ ఎవరైనా సరే భారీ వర్షాలకు వాగులు పొంగిపొర్లుతున్నాయి కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన్నగారి కొండ రెడ్డి తెలిపారు

# మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ షురూ

## జిల్లాలో మొత్తం 48 దుకాణాలు

## గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ -26(ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న 48 మద్యం షాపులకు శుక్రవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈ మేరకు గెజిట్ విడుదల చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వెయిటింగ్ హాల్ లో దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

అక్టోబర్ 18 చివరి తేదీ..

ఈ నెల 26వ తేదీన టెండర్ అప్లికేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా, వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ ఆఖరి గడువుగా ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 01వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగను న్నాయని కలెక్టర్ తెలిపారు.

మద్యం షాపుల రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు

జిల్లాలో మొత్తం 48 దుకాణాలు

గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రకారం రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన మద్యం దుకాణాల కోసం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్ శాఖ, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో డ్రా ను గురువారం కలెక్టర్ చేపట్టారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీలకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు. రౌండ్ల వారిగా డ్రాను తీశారు.

ఎస్సీలకు డ్రా పద్ధతిలో వచ్చిన దుకాణాల నంబర్లు 14, 28, 34, 40, 43

గౌడ్లకు డ్రా పద్ధతిలో వచ్చిన 9 దుకాణాల నంబర్లు

02,15,17,18, 33,36,38,46,48

రేపటి నుంచి..

ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు. అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి.కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 26 (ప్రజాబలం ప్రతినిధి)**చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేపట్టగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్ర ప్రజలందరికీ చాకలి ఐలమ్మ జయంతి శుభాకాంక్షలు..

## జై రజక జైజై రజకలి





**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి) సెప్టెంబర్ 26** చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఈరోజు హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఖాయిదమ్మ కుంట చెరువు వద్ద, ఓల్డ్ హాఫీజ్ పెట్ గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు హాఫీజ్ పేట్ యువ నాయకులు దాత్రీనాథ్ గౌడ్..తెలంగాణ రైతాంగ ఉద్యమ పోరాటంలో చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు చిరస్మరణీయంగా నిలుస్తుంది, భూస్వాముల దోపిడీకి, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా,పేదల హక్కుల కోసం ఆమె చూపిన తెగువ నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆమె ఆదర్శాలు, పోరాట స్ఫూర్తి ఎల్లప్పుడూ సజీవంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నానని దాత్రీనాథ్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన హాఫీజ్ పేట్ గ్రామ రజక సంఘం నాయకులు సుదర్శన్, భాస్కర్, రాజు,శివ,రాజ్ కుమార్,సాగర్, కుమార్,నర్సింహ,అనిల్,మల్లేష్,భిక్షపతి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఆహ్వానం



**సన్నత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 26** తెలంగాణ సంస్కృతిని తెలిపేలా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను నిర్వాహకులు ఆహ్వానించారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను అలయ్ బలయ్ చైర్ పర్సన్ బండారు విజయలక్ష్మి కలిసి అక్టోబర్ 3 వ తేదీన నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఆహ్వానం అందజేశారు. ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించిన అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఆమె కుమార్తె బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తున్నారు. తెలంగాణ కళలు,



వంటకాలు, సాంప్రదాయాలను తెలిజెప్పే విధంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తుండటం పట్ల ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆమెను అభినందించారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలను ఈరోజు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు,అనంతరం, ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని, భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి




నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎఆర్ డియస్పి నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్,ఆర్ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్స్ నాగేశ్వర్ రావ్, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ 130,వ జయంతి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 26 ( ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల కేంద్రంలో, చాకలి చిట్యాల ఐలమ్మ 130,వ జయంతిని పురస్కరించుకొని, ఉల్కల్ మండల రజక సంఘం అధ్యక్షులు, వెంకటేశం ఆధ్వర్యంలో, ఐలమ్మ కాంస్యం విగ్రహానికి, పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నర్సింలు, రజక సంఘం జనరల్ సెక్రెటరీ దత్తు, యూత్ అధ్యక్షులు ప్రసాద్, గౌరవ అధ్యక్షులు నర్సింలు, నాగన్న, మరియు మల్లేశం, యాదయ్య, బాలరాజ్ భూమయ్య, నందు బాగయ్య, ఎల్లయ్య, శంకర్, శివకోటి భీమయ్య, చందు, శివరాజ్, అలాగే ప్రతి గ్రామము నుండి, రజక సంఘం సభ్యులు, మరియు రజక సంఘం బంధుమిత్రులు,పాల్గొనడం జరిగింది...

# భూమికోసం భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ... ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం ,భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముందుగా కలెక్టరేట్ సమీపంలో ని చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్యతో కలిసి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి సంస్మరణ సభను నిర్వహించారు,ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని , రజాకర్ల ఆకృత్యాలను, ఆగడాలను నిరసిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో ముందు వరుసలో నిలిచిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అన్నారు,సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి నిజమైన కృషి పాలనపై పోరాటం చేసిన దీర వనిత గా ఐలమ్మను కొనియాడారు,ఆమెను స్ఫూర్తిగా తీసుకొని నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం మహిళా శక్తి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమం జిల్లా బిసి సంక్షేమ అధికారి జగదీష్, బీసీ సంఘాలు, రజక సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖమ్మం లో కెవిపిఎస్ ఆధర్యంలో సామాజిక బతుకమ్మ సంబరాలు




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజాబలం)** ఖమ్మం 3 టౌన్ కెవిపిఎస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో సామాజిక బతుకమ్మ వేడుకలు జరిగాయి కే వీపీఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మంలో కెవిపిఎస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో సామాజిక బతుకమ్మ సంబరాలు జరిగాయి ఈ సందర్భంగా మాట్లాడిన ప్రసాద్ తెలంగాణలో సంస్కృతిలో భాగంగా జరిగే బతుకమ్మ పండుగ సమయంలో దళిత బహుజనలకు కొన్నిచోట్ల ప్రవేశం లేదని ఇది రూపుమాపటం కోసమే సామాజిక బతుకమ్మ పేరుతో కులాలకు మతాలకి అతీతంగా బతుకమ్మ సంబరాలు జరుపూ తున్నామని బతుకమ్మ సంబరాల సందర్భముగా దళిత వాడల్లో వివక్షతకి గురి చేస్తున్నారని మహిళల పట్ల చిన్న చూపు చూస్తున్నారని వారిని ఇంకా అనగదొక్కాలని ప్రయత్నిస్తున్నారని సామాజికంగా ఇంకా వెనకబాటులో ఉంచుతున్నారని బతుకమ్మ వేడుకలు మహిళల గౌరవాన్ని పెంచేదిగా





కాపాడేదిగా ఉండాలని పువ్వుల పండగ ప్రకృతి పండగ సందర్భంగా మహిళలను బతుక నీవు ఎదగనివ్వు వికసించ నీవు అని చాటి చెప్పాలని మహిళలు అన్ని రంగాల్లో ముందుకే వెళ్లాలి అంటే ఇలాంటి పండగ సందర్భాలలో వారిపై వివక్షత ఉండకూడదని ఎక్కడైనా వివక్షత చూపితే ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని ముందుగా ఉత్సవ కమిటీలకు హెచ్చరిక చేయాలని ఈ సందర్భంగా ప్రసాద్ డిమాండ్ చేశారు వివిధ ఉత్సవాల సందర్భంగా దళిత బహుజనులపై దాడులు జరుగుతున్నాయని దళితులంతా ఏకమై వివక్షతను రూపుమాపి సమ సమాజాన్ని నిర్మించుకోవడానికి దళితులంతా ఐక్యంగా ఉండాలని చైతన్యవంతులై రాజ్యాంగ ఇచ్చిన స్వేచ్ఛ సమానత్వం రాజ్యాంగ ఫ లాలు పొందుకోవాలని వీటికి ఏమాత్రం విఘాతం జరిగినా కెవిపిస్ ప్రత్యక్ష జోక్యం చేసుకుంటుందని ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఉత్సవాల సందర్భంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించే విధముగా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు గౌరవ అధ్యక్షులు ఎస్.కె సైదులు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో గొప్పగా జరుపుకునే బతుకమ్మ కులాలకు మతాలకి అతీతంగా జరుపుకోవాలని ఆ విధంగా జరుపుకుంటున్న కమిటీకి అభినందనలు తెలియజేసినారు బతుకమ్మ కార్యక్రమం నిర్వహించిన మహిళలు తలారి మాలతి కోడి రేక్కల కుమారి టీ. లత కొప్పుల రేణుక సుంకర సత్యవతి బెందడి లక్ష్మి మేడిశెట్టి పద్మావతి ఆకుల అనసూర్య ఎం. రామ దామర్ల ప్రభ చాందిని అంకిత ప్రసన్న బండారు సునీత తదితరులు ఉన్నారు

# మృతుని కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 26 ( ప్రజాబలం) వికారాబాద్ జిల్లా :**మర్పల్లి /మండల పరిధిలోని లిబుచ్చన్నపల్లిగ్రామానికి చెందిన లితాండూర్ యూసుఫ్ ఆకస్మికంగా మరణించడం జరిగిందిఇట్టి విషయం మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు లిబోయిని మధుకర్ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు లి శ్రీకాంత్ రెడ్డిలివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారుఅంత్యక్రియల కొరకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయం పంపగా మండల పార్టీ యూత్ అధ్యక్షులు లిబోయిని మధుకర్ మరియ గ్రామ %దీ=వా% పార్టీ నాయకులు మృత్యుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహా రెడ్డి మాజీ వార్డు మెంబర్ రవి పార్టీ అధ్యక్షులు యాదగిరి నాయకులు బక్కరెడ్డి బక్కప్ప వెంకట్ రెడ్డి రాజు గౌడ్ శివ రాజు రమేష్ రాజిరెడ్డి రామేష్ అశోక్ రమేష్ పాండు ఆకాష్ మలేష్ నరేష్ మలేష్ రఫీ ఖలీల్ శ్రీనివాస్ గౌడ్ రాజేందర్ రెడ్డి అంబన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో ఆనందంగా ఉండాలి..

### సత్యం శ్రీరంగం

### దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారు..



కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 26:దేవీశరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా అల్లాపూర్ డివిజన్ లోని పర్వత్ నగర్, రామారావు నగర్, న్యూ రామారావు నగర్, గణేష్ నగర్ లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్, గిరిధర్, రాజశేఖర్ రెడ్డి నవ దుర్గ అసోసియేషన్ కమిటీల ఆహ్వానాల మేరకు పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. కులమతాలకతీతంగా భక్తిశ్రద్దలతో జరుపుకోవడం ప్రజల ఐక్యతను చాటి చెప్తుతుందన్నారు. లోకశాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యాంగా,ఐశ్వర్యంతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, మస్తాన్ రెడ్డి, రవి ముదిరాజ్, సతీష్ రెడ్డి, శర్మ, సత్యం, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుంతల మయంగా రోడ్డు గుర్తించని అధికారులు

### పర్యవేక్షణ లేని ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం

### ఆదమరిస్తే అనంత లోకాలకు ఆ ధారి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల ముద్దాయిపేట, చౌరస్తా నుండి బస్వాపూర్, ముదిమాణిక్యం,యస్, ఇటిక్యాల, మీదుగా జాతీయ రహదారి161, సంగుపేట, వరకు ఉన్నటువంటి రోడ్డు మొత్తం ప్రమాదకరంగా ఉన్న, గత (బి ఆర్ ఎస్ ) ప్రభుత్వం రోడ్ల గురించి అసలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించింది, ఇప్పుడు ఉన్నటువంటి ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈ రోడ్లను గుర్తించి, నిధులు కేటాయించి,, (ఆర్ అండ్ బి) అధికారులను, పంచాయతీరాజ్ శాఖ అధికారులను, ఈ రోడ్లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు, పంచాయతీరాజ్ శాఖ ఆధీనంలో ఉన్నటువంటి, రోడ్లను వారు, కాంట్రాక్టర్ ద్వారా కొంతవరకు బీటీ వేయించారు, (ఆర్ అండ్ బి) అధికారుల ఆధీనంలో ఉన్నటువంటి,ముద్దయిపేట, చౌరస్తా నుండి సంగుపేట జాతీయ రహదారి ఎక్స్ రోడ్ వరకు, అధికారులు, టెండర్ వేసి, కాంట్రాక్టర్కు రోడ్డు పనులు అప్పజెప్పితే, సదురు కాంట్రాక్టర్ ఆగమేఘాల మీద, రోడ్డుపైన కంకర వేసి వదిలేశాడు, ఇప్పటికీ కంకర వేసి పది నెలలు గడుస్తున్నా, ఆ రోడ్డు మీద వెళ్తున్నటువంటి భారీ వాహనాల వెనుక పెద్ద ఎత్తున డస్ట్ లేవడంతో ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు, ఆ దుమ్ము కళ్ళల్లో పడి కిందపడి, గాయాలపాలై దావకాణ లకు డబ్బులు వెచ్చించుకుంటూ, ఎంతో బాధపడుతూ ప్రయాణించారు, ఈ రోడ్డు విషయమై ఎన్నిసార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన, ఏ అధికారి గాని కాంట్రాక్టర్ గాని స్పందించలేదు, అప్పుడు వేసినటువంటి రోడ్డుమీద కంకర, ఇప్పుడు పడుతున్న భారీ వర్షాలకు, రోడ్డుమీద కంకర మొత్తం వెళ్లిపోయి, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది, దీంతో ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఈ రోడ్డు ఇప్పుడు మారింది, ఈ రోడ్డు విషయమై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ వెంటనే స్పందించి, ఈ రోడ్డును బీటీ రోడ్డుగా వేయించాలాని ప్రజలు మంత్రిని, అధికారులను, కోరుతున్నారు.....

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు సభ్యుల ముఠా అరెస్ట్

### 750 గ్రాముల గంజాయి, నగదు, ఆటో స్వాధీనం

### పట్టణ సి.ఐ కె. శశిధర్ రెడ్డి



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 26:పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని, యువత భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్.ఐ శివనీతి రాజశేఖర్ తో కలిసి కేసు వివరాలను వివరించారు. పక్కా సమాచారం మేరకు, రామగుండం టాస్క్ ఫోర్స్ టీం, మందమర్రి పోలీసులు శుక్రవారం మందమర్రి టోల్ ప్లాజా వద్ద గల రెస్ట్ ఏరియాలో నిఘా ఏర్పాటు చేసామన్నారు. ఈ క్రమంలో ఆసిఫాబాద్ జిల్లా ఈజ్గావ్ గ్రామానికి చెందిన గంజాయి విక్రయదారుడు తరుణ్ సర్కార్, మంచిర్యాల పట్టణం తిలక్ నగర్కు చెందిన షేక్ అజీజ్, వనం సాయి కృష్ణ అనే ఇద్దరు వ్యక్తులకు గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు వారిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నామన్నారు.

విచారణలో సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో తరుణ్ సర్కార్ ఒడిశా నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, మంచిర్యాల ప్రాంతంలోని యువకులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు అంగీకరించాడన్నారు. షేక్ అజీజ్, వనం సాయి కృష్ణ లు గంజాయికి బానిసలై, తమ వ్యసనాలకు మరియు జల్సాలకు డబ్బు సంపాదించేందుకు తరుణ్ సర్కార్ నుండి గంజాయి కొని స్థానికంగా అమ్మాలని ప్లాన్ చేసుకున్నట్లు నేరాన్ని ఒప్పుకున్నారని ఆయన తెలిపారు.

నిందితుల నుండి 750 గ్రాముల గంజాయి (విలువ సుమారు రూ. 15,000/-) నగదు రూ. 1,000, ఆటో, మూడు స్మార్ట్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ముగ్గురు నిందితలలో తరుణ్ సర్కార్, షేక్ అజీజ్ ల మీద గతంలో కూడా గంజాయి కేసులు ఉన్నాయన్నారు.

పట్టుబడిన ముగ్గురు నిందితులపై ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## మర్పల్లి సబ్ స్టేషన్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఏ ఈ



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 26( ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/ మర్పల్లి ఎలక్ట్రిసిటీ సబ్టేషన్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మర్పల్లి ఏఈ రామచంద్రయ్య మర్పల్లి సబ్టేషన్ సిబ్బందితో కలిసి రాత్రి పగలు తేడా లేకుండా అందరికీ వెలుగుజ్యోతిని ఇస్తున్న సబ్ స్టేషన్ లో హారతి పట్టి నైవేద్యాలతోశాంతి పూజ లు ఘనంగా నిర్వహించారు అని తెలిపారు పూజా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో సమాధానంతో సబ్ స్టేషన్ లో పూజా కార్యక్రమం నిర్వహించి న అనంతరం అందరూ కలిసి విందు కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మర్పల్లి ఏఈ రామచంద్రయ్య లైన్ ఇన్స్పెక్టర్ మోహన్ లైన్మెన్ కృష్ణ సంజీవ్ వీరేశం మధు, రెడ్డి, స్వామి జై నందం యాదిలాల్ ప్రసాదు తోటి సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అధునాతన సాంకేతిక వృత్తి విద్య

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 :** ప్రభుత్వం అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్,మందమర్రి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను సందర్శించి పనుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 27వ తేదీన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు నూతన పరికరాల ద్వారా అధునాతన సాంకేతిక విద్యను అందించే విధంగా ప్రభుత్వం ఎ.టి.సి.లను ఏర్పాటు చేసిందని తెలిపారు. యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వృత్తి విద్యలో నైపుణ్యత సాధించి స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండల పరిధిలో కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రజా సంక్షేమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ఇతర కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 :** జిల్లాలో కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్నందున అధికారులు నీటి మట్టం స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నీటిమట్టం స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులను సమీక్షించాలని తెలిపారు. ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటిమట్టంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజారక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యంపై అబ్కారీ అధికారులు నిఘా పెట్టాలి




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 26:మంచిర్యాల జిల్లా మద్యపాన నిషేధ మరియు ఆబ్కారి అధికారులు కల్తీ మద్యంపై నిఘా పెట్టాలని కోరుతూ శుక్రవారం జిల్లా అబ్కారీ శాఖ అధికారి కే జీ నందగోపాల్ ను కలిసి బి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ వినతి పత్రం అందించారు. అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రానున్న దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని కల్తీ మద్యం ఏరులై పారే అవకాశం ఉన్నందున నిఘాను మరింత పటిష్టం చేసి కల్తీ మద్యాన్ని నిరోధించాలన్నారు. మద్యం వినియోగదారులకు నాణ్యమైన మద్యాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో అనుమానిత కల్తీ మద్యాన్ని విక్రయించే వారిపై , కల్తీ కళ్ళు( గుడుంబా) తయారీపై మరియు ముడి సరుకు విక్రయదారులపై నిఘ పెట్టాలన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా పుట్టుకొచ్చిన బెల్ట్ షాపులను కట్టడి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దాగం శ్రీనివాస్ బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి కృష్ణ చైతన్య మంచిర్యాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియాకు ఎంపికైన సాయికుమార్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 26:** ఆర్.జి -3 అండ్ ఏ.ఎల్.పి ఏరియాలో జరుగుతున్న కంపెనీ లెవెల్ షట్టల్ బాడ్మింటన్ టోర్నమెంట్ లో మందమర్రి ఏరియాలోని కాసిపేట్ -2 గనిలో బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న సాయికుమార్ షట్టల్ బాడ్మింటన్ మెన్స్ సింగిల్స్ విభాగంలో ఫైనల్ లో విజయంతో గోల్డ్ మెడల్ సాధించి, కోల్ ఇండియా కి సెలెక్ట్ అయ్యాడు. వీరిని మందమర్రి ఏరియా జి. ఎం ఎన్.రాధాకృష్ణ, ఎస్.ఓ.టూ.జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్, హనరబుల్ సెక్రటరీ కార్తీక్, బెల్లంపల్లి రీజియన్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపెర్వైసర్ అశోక్ లు అభినందించారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 :** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తమ నాయక్, రజక సంఘాల నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ చేరికతో అణగారిన వర్గాల అభ్యున్నతి,భూమి కోసం,భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చిందని,వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందని,బడుగు, బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.అనంతరం గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రజక సంఘం,రజక వృత్తిదారుల సంఘం ప్రతినిధులు,వివిధ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ అంబేద్కర్ నగర్ 163 బూత్ పరిధిలో ఓటు చోరీ కార్యక్రమం.

## వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ నగర్ 163వ బూత్ పరిధిలో లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచనల ప్రేరణతో, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అడుగుజాడల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, దొంగ ఓటు, నకిలీ ఓటు వంటి అక్రమాల అరికట్టడానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. నిజమైన ఓటు హక్కు కాపాడడమే యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అక్రమాలపై ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. రాబోయే రోజులలో కూడా ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో ఈ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు అక్కి సునీల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం, మురళి, అర్బన్ కోఆర్డినేటర్ కాసర్ల భాస్కర్, షేక్ ఇర్ఫాన్, కుమ్మరి శేఖర్, నే దూరి రాకేష్, మ్యాదరి జాన్, పెంట వంశీ, తాండ్ర విష్ణు, రాజశేఖర్, అఖిల్, శివ , హేమంత్, అంజి, కౌశిక్, బన్నీ, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ నగర్ వాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి కేసులో

## జనసేన కార్యకర్త అరెస్టు

కుప్పం గంజాయి సరఫరా చేస్తున్న జనసేన పార్టీ కార్యకర్త హరికృష్ణను తమిళనాడు పోలీసులు అరెస్టు చేసారు. హరికృష్ణతో పాటు మరో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. 100 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కుప్పం నుంచి తమిళనాడు కృష్ణగిరి మార్గంగా మదురై కు కారులో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. కుప్పం - కృష్ణగిరి రహదారిలోని చిన్నేపల్లి ప్రాంతంలో వాహన తనిఖీలు చేస్తుండగా

ఏపీ రిజిస్ట్రేషన్ టాటా సుమో కారును తనిఖీ చేస్తుండగా 100 కిలోల గంజాయి పట్టుబడింది. మదురై జిల్లా అయ్యంపట్టు గ్రామానికి చెందిన వెల్లపాండీ, ఏపి చిత్తూరు ప్రాంతానికి చెందిన వేణుగోపాల్, కుప్పం నియోజకవర్గంలో కు చెందిన హరికృష్ణ ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం.









**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు పేర్కొన్నారు.ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా, ఆర్ ఎస్ ఎస్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో స్థానిక త్రినేత్ర ఫంక్షన్ హాల్లో విజయదశమి ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఆయాచితుల లక్ష్మణరావు, విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శులు పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925వ సంవత్సరంలో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని తెలిపారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుంది అని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్ పాల్గొనగా వేములవాడ పట్టణ మరియు పరిసర గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారు అని ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి తెలిపారు.

# చిట్యాల (చాకలి) ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ వీరనారి, వీర వనిత చిట్యాల (చాకలి) ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్దగల చాకలి ఐలమ్మ విగ్రహానికి బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో పలువురు బీసీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపూర్ గ్రామం లో పేద కుటుంబంలో చాకలి ఐలమ్మ జన్మించారని, పేద కుటుంబంలో జన్మించిన చాకలి ఐలమ్మ కష్టాల్లో పెరిగిందని చాకలి ఐలమ్మకు ఆరుగురు సంతానమని, కుటుంబం మొత్తం రోజు వారి కూలి పనులు, ఇతరుల పొలాల్లో కూలీ చేయడం, గ్రామస్తుల బట్టలు ఉతకడంతో జీవనాధారాన్ని కొనసాగించేవారని నరేందర్ పేర్కొన్నారు.

చిన్నతనంలోనే తన కండ్ల ముందు అణిచివేత, దోపిడీలను, పేదల కష్టాలను, కటోరమైన జీవనాన్ని చూసి న చాకలి ఐలమ్మ చలించి, చిన్న వయసులోనే అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడి ధైర్య సాహసాలను పొంది, ఒక పోరాట వనితగా తయారయ్యాయిందని, సామాజిక న్యాయం, భూ హక్కుల, సమాన హక్కుల, వెట్టి చాకిరి విముక్తి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, మహిళా చైతన్యం, అణగారిన వర్గాల కోసం ఎంతగానో శ్రమించి, ఎన్నో పోరాటాలను చేసిన వీర వనిత ఐలమ్మ అని నరేందర్ కొనియాడారు.

తెలంగాణ రాష్ట్రంలో ఏడవ నిజాం పాలనలో తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను, బహుజనులు ఎదుర్కొంటున్న వివక్షను, మహిళలు ఎదుర్కొంటున్న అన్యాయాలను, బానిసత్వాలను ప్రతిఘటించి, అట్టి పోరాటంలో ముందు నడిచి విజయం సాధించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని నరేందర్ అన్నారు.

నిజాం నవాబు పాలనలో తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయాలను ప్రతిఘటించడంతో, చాకలి ఐలమ్మ కుటుంబం ఎంతో నష్టపోయిందని, ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని భర్త, కుమారులు చివరికి జైలు పాలయ్యారని, అన్యాయాలను వ్యతిరేకిస్తూ, ఐలమ్మ చేసిన త్యాగాలు, పోరాటాలు మరువలేనివని, ఐలమ్మ జీవిత చరిత్ర, ధైర్యం, పట్టుదల, సమూహబలం, మహిళా చైతన్యం, సామాజిక న్యాయం పై ఐలమ్మ చేసిన పోరాటాలు, త్యాగాలు, విలువలను, తెలంగాణ సమాజం ఎన్నటికీ, ఏ తరం వారు కూడా మరువద్దని నరేందర్ అన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో బిసి సాధికారిత సంఘం నేతలు యేషా తిరుపతి, మల్యాల దేవయ్య, కనపర్తి సుధాకర్, పోతారం రాజబోసు, సిహెచ్ రామస్వామి గౌడ్, సంకుర్తి భూమయ్య, దురిశెట్టి నాగరాజు, కనపర్తి శ్రీనివాస్, డాక్టర్ అంజయ్య, మూలికాల భాస్కర్, సంకుర్తి రాజయ్య, మ్యాన రాజేష్, హెట్టెం సాయికృష్ణ, ఎత్తండి రాము తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బతుకమ్మ సంబురాలు

## ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## ఆడిపాడిన మహిళా అధికారులు, సిబ్బంది



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ - 26(ప్రజాబలం ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ సంబురాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ప్రారంభించగా, బతుకమ్మ పాటలకు మహిళా అధికారులు, సిబ్బంది ఆడిపాడారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీవై ఎస్ఓ రాందాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, లత, భారతి, రవీందర్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com